



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 237 | మంగళవారం 17 ఫిబ్రవరి 2026 | పేజీలు : 9 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## కాంగ్రెస్‌దే పైచేయి



- 5 కార్పొరేషన్లు, 81 మున్సిపాల్టీలు 'హస్త'గతం
- బీఆర్ఎస్‌కు 18, ఇండిపెండెంట్లకు 4
- కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ, కరీంనగర్‌లో బీజేపీ

హైదరాబాద్- సూర్య వాస్తవం

మున్సిపల్ పాలక మండలి ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ జోరు కొనసాగింది. మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికల్లో సత్తా చాటింది.మొత్తం 116 మున్సిపాల్టీల్లో కోరం లేక 11 మున్సిపాల్టీల్లో ఎన్నిక మంగళవారానికి వాయిదా పడింది. మిగిలిన 105 మున్సిపాల్టీల్లో మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యింది. ఈ సందర్భంగా హంగ్ ఏర్పడిన మున్సిపాల్టీల్లో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. మొత్తం 36 మున్సిపాల్టీల్లో హంగ్ ఏర్పడగా, 11 చోట్ల ఎన్నిక వాయిదా పడింది. మిగిలిన 25 హంగ్ ఏర్పడిన స్థానాల్లో 15 మున్సిపాల్టీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మరో 5 మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్, 4 చోట్ల ఇండిపెండెంట్లు, మరోచోట ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు గెలుచుకున్నాయి. దీనితో కాంగ్రెస్‌పార్టీ గెలిచిన మొత్తం మున్సిపాల్టీల సంఖ్య 81కి చేరింది(ఫలితాల ప్రకటన రోజు కాంగ్రెస్ 66 చోట్ల పూర్తి మెజారిటీ సాధించిన విషయం తెలిసిందే). బీఆర్ఎస్ సంఖ్య 18కి పెరిగింది. (ఫలితాల రోజు పూర్తి మెజారిటీతో బీఆర్ఎస్ 13 చోట్ల గెలిచింది). అలాగే 7 కార్పొనేషన్లకు జరిగిన ఎన్నికల్లో ఐదింటిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కరీంనగర్‌లో బీజేపీ, కొత్తగూడెంలో సీపీఐ కార్పొరేషన్లను దక్కించుకున్నాయి. ఇండిపెండెంట్లు అదిలాబాద్, జమ్మికుంట, మహబూబాబాద్, భైంసా మున్సిపాల్టీలను గెలుచుకున్నారు. అయితే వీరంతా కాంగ్రెస్ మద్దతుతోనే గెలిచారు. వడ్డేపల్లి మున్సిపాల్టీలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుపై గెలిచిన వారందరూ కాంగ్రెస్‌లో చేరామని ప్రకటించినప్పటికి అధికారికంగా ఎన్నికల సంఘం వారిని గుర్తించలేదు. దాంతో వారు ఫార్వర్డ్ బ్లాక్ నుంచే గెలిచారని ప్రకటించింది. మున్సిపాల్టీల్లో ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్, అదిలాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో హస్తం హవా కొనసాగింది.

ఇక్కడ 80 శాతానికి పైగా చైర్మెన్ పదవులను ఆ పార్టీ దక్కించుకుంది. ఉమ్మడి రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చింది. మెదక్ జిల్లాలోని ఇంద్రేశం మున్సిపాల్టీలో కోరం లేక చైర్మెన్ ఎన్నిక వాయిదా పడింది. ఆ జిల్లాలో మిగిలిన 18 స్థానాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ చెరో 9 స్థానాలను దక్కించుకున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం

- మిగతా 2లో..

'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'

## ప్రారంభించిన ప్రధాని మోడీ

- 80 దేశాల ప్రతినిధులు, 500 మందికి పైగా ఏఐ నిపుణుల హాజరు
- ఫిబ్రవరి 19న ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవ ప్రసంగం
- గ్లోబల్ సౌత్‌లో ఈ స్థాయిలో ఏఐపై సదస్సు జరగడం ఇదే ప్రథమం
- ఏఐ ఛాలెంజ్‌ల ఫైనలిస్టులు తమ ఆవిష్కరణలను ప్రదర్శించనున్నారు



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

దేశ రాజధాని ఢిల్లీ వేదికగా 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సులో 80కి పైగా దేశాల నేతలు, 500 మందికి పైగా గ్లోబల్ ఏఐ నిపుణులు, సీఈఓలు, పరిశోధకులు పాల్గొంటున్నారు. సమ్మిళిత వృద్ధి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో కృత్రిమ మేధ (ఏఐ) పాత్రపై ఈ

- మిగతా 2లో..

- మెజార్టీ మున్సిపాల్టీలు, కార్పొరేషన్‌లు కాంగ్రెస్ ఖాతాలోకే..
- చెదురుమదురు ఘటనలు మినహా సజావుగా ముగిసిన ఎన్నిక
- కొన్నిచోట్ల విచిత్రపొత్తులు
- పలుచోట్ల కలిసిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ
- హంగ్ ఏర్పడ్డ నిజామాబాద్, బోధన్‌లో ఎంఐఎంతో పొత్తు
- నేరుగా క్యాంప్‌ల నుంచి వచ్చిన అభ్యర్థులు

## కొలువుదీరిన నూతన పాలకవర్గాలు...



6లో

ఏడింట 5 కార్పొరేషన్‌లు

## కాంగ్రెస్ కైవసం..

- 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా
- రామగుండం, నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, నల్గొండలను దక్కించుకున్న కాంగ్రెస్
- కరీంనగర్‌లో బీజేపీ, కొత్తగూడెంలో సీపీఐ విజయం
- జనగాం, తొర్రూర్, క్యాతనపల్లి, జహీరాబాద్ మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా

2లో



అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై

## తీర్పు రిజర్వ్

- సంక్రాంతి సంబరాల పేరుతో లక్కీడ్రా నిర్వహించిన కేసు
- అంబటికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరిన న్యాయవాది పొన్నవోలు
- పూర్తి స్థాయి విచారణ కోసం కస్టడీ అవసరమన్న పోలీసుల తరపు న్యాయవాది

2లో



## శబరిమలలో మహిళలకు ప్రవేశం..

- 9 మందితో సుప్రీం ధర్మాసనం

2లో

ప్రజలకు చేరువగా

# ఆరోగ్య సేవలు

- డిజిటల్ విప్లవంలో చంద్రబాబుది కీలకపాత్ర : బిల్‌గేట్స్
- 'గేట్స్ ఫౌండేషన్‌తో ఏపికి కొత్త దశ : సీఎం చంద్రబాబు
- పంటల పరిశీలన, స్వర్ణాంధ్ర, అమరావతిపై ప్రజంటేషన్లు

అమరావతి- సూర్య వాస్తవం

ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువ చేయాలనేదే గేట్స్ ఫౌండేషన్ ఆశయమని చైర్మన్ బిల్‌గేట్స్ అన్నారు. అమరావతి పర్యటనలో భాగంగా సోమవారం ఆయన విజయవాడ చేరుకున్నారు. తొలుత ఎయిర్‌పోర్టులో మంత్రి నారా లోకేష్, అచ్చెన్నాయుడు, అనిత తదితరులు స్వాగతం పలికారు. అక్కడ నుండి నేరుగా సచివాలయంలో ఆర్‌టిజిఎస్ కేంద్రానికి చేరుకోగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి

- మిగతా 8లో..



సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## రేపటి నుంచి అసెంబ్లీ

- సమావేశాలు పున్నప్రారంభం

2లో

ఇష్టానుసారంగా

## ఎల్ఓసీలు

- హైకోర్టు ఆగ్రహం

2లో

## 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'
# ప్రారంభించిన ప్రధాని మోడీ

(మొదటిపేజీ తరువాయి)

సదస్సులో ప్రధానంగా చర్చిస్తారు. గ్లోబల్ సౌత్‌లో ఈ స్థాయిలో ఏఐపై సదస్సు జరగడం ఇదే ప్రప్రథమం కావడం విశేషం. ఫిబ్రవరి 20 వరకు ఐదు రోజుల పాటు ఈ సదస్సు కొనసాగుతుంది. ఫిబ్రవరి 19న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభోపన్యాసం చేస్తారు. సమ్మిళిత, బాధ్యతాయుతమైన ఏఐపై భారత్ విజన్‌ను, ప్రపంచ దేశాల సహకారంపై ఆయన తన ప్రసంగంలో దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సదస్సులో 20 దేశాల అధినేతలు, 60 మంది మంత్రులు, ఉప మంత్రులు పాల్గొంటున్నారు. ఈ సదస్సులో భాగంగా నిర్వహిస్తున్న 'ఏఐ ఫర్ ఆల్', 'ఏఐ బై హర్', 'యువ ఏఐ' పేర్లతో మూడు గ్లోబల్ ఇంపాక్ట్ ఛాలెంజ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ ఛాలెంజ్‌లకు 60 దేశాల నుంచి 4,650కి పైగా అప్లికేషన్లు రావడం, బాధ్యతాయుత ఏఐ ఆవిష్కరణలలో భారత్ గ్లోబల్ హబ్‌గా ఎదుగుతోందనడానికి నిదర్శనంగా నిపుణులు పేర్కొంటున్నారు. వీటిలో ఫైనలిస్టులుగా ఎంపికైన 70 బృందాలు ఫిబ్రవరి 16, 17 తేదీల్లో భారత్ మండపం, సుష్మా స్వరాజ్ భవన్‌లలో తమ ఆవిష్కరణలను ప్రదర్శిస్తాయి.

ఇదే క్రమంలో, ఫిబ్రవరి 18న ఐఐటీ హైదరాబాద్ భాగస్వామ్యంతో 'ఏఐ, దాని ప్రభావం' అనే అంశంపై రీసెర్చ్ సింపోజియం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ఎస్టోనియా అధ్యక్షుడు అలర్ కారిస్ హాజరవుతున్నారు. ఈ సింపోజియంలో ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాత ఏఐ మార్గదర్శకులు, పరిశోధనా సంస్థలు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోవడం జరుగుతుంది.

## ఏడింట 5 కార్పొరేషన్‌లు
# కాంగ్రెస్ కైవసం..

**- 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా**
**- రామగుండం, నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, నల్గొండలను దక్కించుకున్న కాంగ్రెస్**
**- కరీంనగర్‌లో బీజేపీ, కొత్తగూడెంలో సీపీఐ విజయం**
**- జనగాం, తొర్రూర్, క్యాతనపల్లి, జహీరాబాద్ మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా**

హైదరాబాద్- సూర్య వాస్తవం

తెలంగాణలో ఐదు కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. బీజేపీ, సీపీఐ పార్టీలు చెరో కార్పొరేషన్‌ను దక్కించుకున్నాయి. రామగుండం, నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, నల్గొండ కార్పొరేషన్లను కాంగ్రెస్, కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ, కొత్తగూడెం కార్పొరేషన్‌ను సీపీఐ దక్కించుకున్నాయి. రామగుండం, మంచిర్యాల, మహబూబ్ నగర్, నల్గొండలలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చింది. నిజామాబాద్ కార్పొరేషన్ బీజేపీకి అవకాశాలు ఉన్నప్పటికీ, మజ్లిస్ పార్టీ మద్దతుతో దీనిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్‌గా 49వ వార్డు కార్పొరేటర్ ఉమా రాణి, డిప్యూటీ మేయర్‌గా మజ్లిస్ పార్టీ 54వ వార్డు కార్పొరేటర్ సల్మా తహసీన్ ఎన్నికయ్యారు.

**11 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా**

కోరం లేకపోవడం వల్ల 11 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా పడింది. జనగాం, తొర్రూరు, ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్ నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్ మున్సిపాలిటీలలో ఎన్నిక వాయిదా పడినట్లు అధికారులు ప్రకటించారు.

# అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పు రిజర్వ్

**- సంక్రాంతి సంబరాల పేరుతో లక్కీడ్రా నిర్వహించిన కేసు**
**- అంబటికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరిన న్యాయవాది పొన్నవోలు**
**- పూర్తి స్థాయి విచారణ కోసం కస్టడీ అవసరమన్న పోలీసుల తరపు న్యాయవాది**

అమరావతి- సూర్య వాస్తవం

మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌తో పాటు పోలీస్ కస్టడీ కోరుతూ దాఖలైన పిటిషన్లపై గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును 18వ తేదీకి రిజర్వ్ చేసింది. ఈ కేసు 2023 సంక్రాంతి సంబరాల పేరుతో నిర్వహించిన లక్కీ డ్రా వ్యవహారానికి సంబంధించినది. అంబటి రాంబాబు తరఫున పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు వినిపించారు. తీవ్ర నేరాలు, జీవితఖైదు శిక్షలు పడే కేసుల్లోనే బెయిల్ నిరాకరించాలని ఈ సందర్భంగా పొన్నవోలు అన్నారు. ఏడేళ్లలోపు శిక్ష పడే కేసుల్లో రిమాండ్ అవసరం లేదని చెప్పారు. ఈ కేసులో రెండేళ్లలోపు శిక్ష విధించే సెక్షన్లు మాత్రమే ఉన్నాయి కాబట్టి కస్టడీ అవసరం లేదని... బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. పోలీసుల తరఫున న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ... అంబటి రాంబాబు లాటరీ పేరుతో డబ్బులు వసూలు చేసి మోసం చేశారని... పూర్తి స్థాయి విచారణ కోసం పోలీస్ కస్టడీ అవసరమని కోర్టును కోరారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి బెయిల్, పోలీస్ కస్టడీ పిటిషన్లపై తీర్పును రిజర్వ్ చేశారు. ఈ కేసులో కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# రేపటి నుంచి అసెంబ్లీ

**- సమావేశాలు పునః ప్రారంభం**

అమరావతి- సూర్య వాస్తవం

బడ్జెట్ సమావేశాలు విరామం అనంతరం మంగళవారం నుంచి పున్ణప్రారంభం కానున్నాయి. శాసన వ్యవస్థ అధికారులు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఉదయం సభ ప్రారంభమైన తరువాత ప్రశ్నోత్తరాలు, అనంతరం జీరో అవర్ నిర్వహిస్తారు. టీ విరామం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌పై చర్చ ప్రారంభించనుంది. అదే విధంగా శుక్రవారం సభలో ప్రవేశపెట్టిన 3 బిల్లులకు మంత్రులు ఆమోదాన్ని మంగళవారం కోరనున్నారు. వీటిలో పురపాలక శాసనాల సవరణ బిల్లులు రెండు, విద్యుత్ సుంకం సవరణ బిల్లులు ఉన్నాయి. శాసన మండలిలోనూ బడ్జెట్‌పై మంగళవారం చర్చ ప్రారంభించనున్నారు.

# కాంగ్రెస్‌దే పైచేయి

(మొదటిపేజీ తరువాయి)

వహిస్తున్న సిరిసిల్ల మున్సిపాల్టీని ఆ పార్టీ కైవసం చేసుకుంది. రంగారెడ్డి జిల్లాలోని ఆమనగల్ మున్సిపాల్టీలో ఒక్క స్థానం దక్కిన కాంగ్రెస్‌కు చైర్మెన్ పీఠం దక్కింది. ఇక్కడ మొత్తం 15 వార్డులుండగా.. బీఆర్ఎస్ 8, బీజేపీ 6, కాంగ్రెస్ ఒక్క వార్డులో గెలిచింది. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవిల ఎక్స్ అఫిషియో ఓట్లతో ఆ సంఖ్య మూడుకు చేరింది. వారికి బీజేపీ సభ్యులు మద్దతు పలకడంతో ఒక స్థానంలో గెలిచిన హస్తం అమనగల్‌ను హస్తగతం చేసుకుంది.

**5 కార్పొరేషన్లలో 'హస్తం'**

మున్సిపల్ కార్పొరేషన్లలోనూ హస్తం జోరు కొనసాగింది. రాష్ట్రంలోని 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో 5 చోట్ల మేయర్ పదవిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. నిజామాబాద్ మేయర్‌గా ఉమారాణి, రామగుండం మేయర్‌గా మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్‌గా పాతిపల్లి ఎల్లయ్య, మంచిర్యాల మేయర్‌గా ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్‌గా సల్ల రమ్య మహేశ్, మహబూబ్‌నగర్ మేయర్‌గా గుమల్ మమత, డిప్యూటీ మేయర్‌గా ఎం సురేందర్ రెడ్డి, నల్లగొండ మేయర్‌గా బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందారు. నిజామాబాద్, నల్లగొండ డిప్యూటీ మేయరుగా ఎంఐఎంకు చెందిన సల్మాతాహిన్ ఎండీ.అష్రఫ్‌అలీ గెలిచారు. కొత్తగూడెం, నిజామాబాద్, నల్లగొండ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పదవులను ఏఐఎంఐఎం గెలుచుకుంది. కొత్తగూడెం మేయర్ పీఠాన్ని కాంగ్రెస్ మద్దతుతో సీపీఐ దక్కించుకుంది. ఆ పార్టీ కార్పొరేటర్ మూడ్ గణేశ్ మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడ డిప్యూటీ మేయర్ పదవి కాంగ్రెస్‌కు చెందిన సిరిపురపు లలిత కుమారీకి దక్కింది. చివరి క్షణం వరకు ఉత్కంఠగా సాగిన కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు బీజేపీ వశమయ్యాయి. ఆ పార్టీకి చెందిన కొలగాని శ్రీనివాస్ మేయర్‌గా, వై.సునీల్ రావు డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు.

**11 మున్సిపాల్టీల్లో ఎన్నిక వాయిదా**

రాష్ట్రంలోని11 మున్సిపాల్టీల్లో వివిధ కారణాల వల్ల చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక వాయిదా పడింది. ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్, జనగామ, తొర్రూర్ మున్సిపాల్టీల్లో ఎన్నిక వాయిదా పడ్డట్టు ఎన్నికల సంఘం తెలిపింది. గతంలో ఈసీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం కోరం లేక పోవడం, లేదా మరే ఇతర కారణాల వల్ల 16న జరగాల్సిన ఎన్నిక వాయిదా పడితే ఆ మరుసటి రోజు 17న నిర్వహిస్తామని ప్రకటించింది. అయితే వాయిదా పడ్డ మున్సిపాల్టీల ఎన్నిక నిర్వహణ తేదీని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు.

## ప్రజలకు చేరువగా
# ఆరోగ్య సేవలు

(మొదటిపేజీ తరువాయి)

పవన్‌కల్యాణ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ స్వాగతం పలికారు. అదే సమయంలో అక్కడే ఉన్న మంత్రులను సిఎం పరిచయం చేశారు. డేటాలేక్, అవేర్ 2.0 వాట్సాప్ గవర్నెన్స్, సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డులు, రాజధాని అమరావతి అంశాలపైనా, పౌరులకు అందిస్తున్న సేవలను సిఎం చంద్రబాబు ఆయనకు వివరించారు. బ్లాక్‌చైన్ టెక్నాలజీలో ప్రాపర్టీ రికార్డులకు కల్పిస్తున్న భద్రతనూ తెలిపారు. అలాగే చిత్తూరులో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు అమలును గేట్స్ ఆసక్తిగా పరిశీలించారు. హెల్త్ రికార్డుల ప్రక్రియ బాగుందని కితాబిచ్చారు. ఆర్‌టిజిఎస్‌లో డిస్‌ప్లే వాల్స్‌పై యువ ఐఎఎస్ అధికారులు గేట్స్‌కు ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం బిల్‌గేట్స్ మాట్లాడుతూ.. డిజిటల్ విప్లవానికి భారతదేశంలో బలమైన పునాదులు ఉన్నాయని తెలిపారు. దీనిలో ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పారు. గేట్స్ ఫౌండేషన్లో ఆరోగ్య రంగానికి సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయని, ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనేది తన ఉద్దేశమని చెప్పారు. విద్యార్థుల సరైన రీతిలో తగిన స్థాయిలో విద్యాబోధన చేయడానికి, విద్యారంగంలో మార్పులకు ఎఐ సహాయపడుతుందని, ఎఐను వ్యవసాయంతో ఇంటిగ్రేట్ చేయడాన్ని అభినందించారు. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ ఎఐని ఇంతలా ఉపయోగించడం లేదని, ఎపి ముందుండటం మంచి పరిణామమని పేర్కొన్నారు. చంద్రబాబు తనకు గుడ్ ఓల్డ్ ఫ్రెండ్ అని అన్నారు.

**2047తో స్వర్ణాంధ్ర సాకారం**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధికి కొత్త దశ దిశ ఏర్పడుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బిల్‌గేట్స్ అమరావతి రాక చారిత్రాత్మకంగా నిలుస్తుందని, ప్రజల సాధికారతకు దోహదపడుతుందని తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్ 2047పై రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను గేట్స్‌కు వివరించారు. పలు పథకాల గురించి వాటి సాధనకు చేస్తున్న కృషిని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం పది రంగాలు, 30 ప్రభుత్వ విభాగాల్లో ఎఐని వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. నిరుద్యోగితను 4.1 శాతం నుండి రెండు కంటే తక్కువకు తగ్గించడం, మహిళా కార్మికులను 45.8 శాతం నుండి 80 శాతానికి పెంచడం అక్షరాస్యతను 100 శాతం చేయడం ప్రధాన లక్ష్యాలని వివరించారు. విద్యారంగంలో అనుసరిస్తున్న ఆధునిక విధానాలకు గేట్స్ ఫౌండేషన్ అందిస్తున్న సహకారంపై సంతోషం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం కోసం సాంకేతిక సాయం తీసుకుంటున్నామని, ఎఐ ద్వారా సాగుకు సలహాలు అందిస్తున్నామని తెలిపారు. వైద్య రంగంలో హైలెవల్ ఎక్స్‌పర్ట్ గ్రూపు ఏర్పాటు చేశామని జులై కల్లా రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య సంజీవని అందుబాటులోకి తెస్తామని వివరించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రులు అడిగిన ప్రశ్నలకు బిల్‌గేట్స్ సమాధానం ఇచ్చారు. చంద్రబాబు ప్రతిపాదన మేరకు హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కార్యాలయం ఏర్పాటు చేశామని అన్నారు. ఎఐ రాకతో ఉద్యోగాలను కూడా పునర్నిర్వచించాల్సి వస్తుందని తెలిపారు.

**రాజధానిపై ప్రజంటేషన్**

బిల్‌గేట్స్‌కు రాజధాని అమరావతిపై చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. దీనిపై బ్లూ, గ్రీన్ ప్లాను అమలుపై గేట్స్ సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఉండవల్లి సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరానికి చేరుకుని అక్కడ వేర్వేరు దిగుబడులను పరిశీలించారు. వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ పంటల వివరాలను తెలిపారు. అనంతరం పక్కనే ఉన్న అరటి తోటలోకి బిల్‌గేట్స్ వెళ్లారు. అక్కడ పంటల సాగుతీరును తెలుసుకున్నారు. రైతుతో మాట్లాడి వారితో సెల్ఫీ దిగారు. దిగుబడులకు తీసుకుంటున్న చర్యలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆధునిక వ్యవసాయంపై మరిన్ని పద్ధతులు అనుసరించాలని సూచించారు. అదే సమయంలో రైతులు తీసుకొచ్చిన పూర్ణాన్ని సిఎం చంద్రబాబుతో కలిసి రుచిచూసి ఆనందం వ్యక్తం చేశారు. అక్కడ నుండి నేరుగా విజయవాడలో బ్యాడ్మింటన్ కేంద్రానికి చేరుకుని స్టార్ ప్లేయర్ పివి సింధుతో కలిసి బ్యాడ్మింటన్ ఆడారు. పర్యటన మొత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనతోపాటు ఉన్నారు.

**ఆర్‌టిజిఎస్‌తో పరిపాలనలో వేగం : సిఎం చంద్రబాబు**

పరిపాలనలో వేగాన్ని, వ్యాపార సౌలభ్యాన్ని ఆర్‌టిజిఎస్ అందిస్తోందని సిఎం చంద్రబాబు తెలిపారు. ప్రత్యక్షంగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తోందని చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. '1990లో బిల్ గేట్స్‌ను కలిసినప్పుడు సాంకేతికత ద్వారా పౌరసాధికారత సాధ్యమనే స్ఫూర్తి వచ్చింది. నాటి ఆలోచనలే ఇవాళ టెక్నాలజీ ఆధారిత పరిపాలనకు బాటలు వేశాయి. ఆర్‌టిజిఎస్ ద్వారా పలు కార్యక్రమాల ప్రదర్శన సంతోషంగా ఉంది' అని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు ఎపి ప్రభుత్వంతో భాగస్వామ్యానికి గేట్స్ ఫౌండేషన్ నిబద్ధత చూపుతోందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాల బలోపేతానికి గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం సంతోషంగా ఉందన్నారు.

## శబరిమలలో
# మహిళలకు ప్రవేశం..

**- 9 మందితో సుప్రీం ధర్మాసనం**

హైదరాబాద్ - సూర్య వాస్తవం

కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై 9 మంది న్యాయమూర్తుల సుప్రీంకోర్టు ధర్మాసనం ఏప్రిల్ 7 నుంచి విచారణ చేపట్టనుంది. 'తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం శబరిమల సమీక్ష కేసుపై ఏప్రిల్ 7వ తేదీ ఉదయం 10 గంటల నుంచి విచారణ జరుపుతుంది. ఏప్రిల్ 22 వరకూ రెండు వారాల పాటు విచారణకు సమయం కేటాయిస్తున్నాం. రివ్యూ పిటిషనర్లు, వారికి సపోర్ట్ చేసే పార్టీ వాదనలను ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 9 వరకూ విచారిస్తుంది. రివ్యూను వ్యతిరేకించే వారి పిటిషన్లను ఏప్రిల్ 14 నుంచి ఏప్రిల్ 16 వరకూ వింటాం' అని సుప్రీంకోర్టు తెలిపింది. రిజాయిండర్ సబ్మిషన్లు ఉంటే ఏప్రిల్ 21న వింటామని పేర్కొంది. కాగా, కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలోకి ఓ ఏజ్ గ్రూప్ మహిళల ప్రవేశంపై ఆంక్షలు ఉన్న విషయం తెలిసిందే. 10 ఏండ్ల లోపు బాలికలకు, 50 ఏండ్లు పైబడిన స్త్రీలకు మాత్రమే ఆలయంలోకి ప్రవేశముంటుంది. దీనికి 2018లో అత్యున్నత న్యాయస్థానం స్వస్తి చెప్పింది. అన్ని వయస్సుల వారికి ప్రవేశం కల్పిస్తూ తీర్పు ఇచ్చింది. అయితే ఈ అంశాన్ని విస్తృత ధర్మాసనానికి అప్పగించేందుకు 2020 ఫిబ్రవరి 10న సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ నేపథ్యంలో సంబంధిత పార్టీలు తమ వాదనలను మార్చి 14 లోగా అందజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# ఇష్టానుసారంగా ఎల్‌ఓసిలు

**- హైకోర్టు ఆగ్రహం**

అమరావతి - సూర్య వాస్తవం




పోలీసులు ఇష్టానుసారంగా లుక్ అవుట్ సర్క్యులర్ (ఎల్‌ఓసి)లు జారీ చేస్తుండటం సరికాదని హైకోర్టు వ్యాఖ్యానించింది. యాంత్రికంగా ఎల్‌ఓసిలు జారీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. భార్యపై భర్త, అతని కుటుంబ సభ్యులు క్రూరంగా ప్రవర్తించినందుకు ఐపిసి సెక్షన్ 498ఎ కింద నమోదు చేసే కేసుల్లో కూడా లుక్ అవుట్ నోటీసులు ఎలా జారీ చేస్తారని ప్రశ్నించింది. దేశ భద్రత అంశాలకు సంబంధించిన వ్యవహారాల్లోనే లుక్ అవుట్ నోటీసులు జారీ చేయాలనే విషయాన్ని ఎలా విస్మరిస్తారని నిలదీసింది. 498ఎ కింద కేసు నమోదైందన్న కారణంతో నిందితుడిపై ఎల్‌ఓసి జారీ వల్ల వారి ఉద్యోగ భద్రత అంశం సమస్య కూడా ఎదురు కావచ్చునని అభిప్రాయపడింది. అరుణ్ కిరణ్ అనే వ్యక్తిపై పోలీసులు జారీ చేసిన ఎల్‌ఓసిని రద్దు చేస్తూ జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి తీర్పు చెప్పారు. విశాఖకు చెందిన అరుణ్ కిరణ్ అబుదాబిలో ఎలక్ట్రికల్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. అతని భార్య ఫిర్యాదు మేరకు విశాఖపట్నం మహిళా పోలీస్ స్టేషన్లో 498ఎ కేసు నమోదైంది. ఈ కేసులో నోటీసు అందుకున్న అరుణ్ కిరణ్ పోలీసుల ముందు హాజరై బెయిల్ పొందారు. ఉద్యోగం నిమిత్తం అబుదాబి వెళ్లిపోయారు. పోలీసులు ఛార్జిషీట్ కూడా దాఖలు చేశారు. కోర్టు విచారణకు జనవరి 14న అబుదాబి నుంచి విశాఖపట్నంకు రాగా, లుక్ అవుట్ సర్క్యులర్ జారీ అయిందన్న కారణంతో పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. లుక్ అవుట్ నోటీసును సవాల్ చేసిన అరుణ్ కుమార్ కేసులో హైకోర్టు పై విధంగా తీర్పు చెప్పింది.



# మళ్లీ ముద్రగడతో రాజకీయం

**కాకినాడ– సూర్య వాస్తవం**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాపు నేతల్లో ఒక కొత్త వివాదం ప్రారంభం అయ్యింది. ముద్రగడ పద్మనాభంకు జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యత ఇవ్వడంపై ఇప్పుడు ఆ సామాజిక వర్గం నేతలు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ముద్రగడ రాజకీయ నిర్ణయాలు బాగుండవని.. ఆయనను నమ్ముకొని రాజకీయాలు చేయడం అంత మంచిది కాదని వైసీపీ కాపు నేతలు చెబుతు న్నారు. ఇటీవల అంబటి రాంబాబు ఎపిసోడ్లో ముద్రగడ పద్మనాభం లేఖ రాయడంపై కాపు నేతలు ఆగ్రహంగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ కాపు నేతలకు అన్యాయం చేసిందంటూ చెబుతూ ఆయన రాసిన లేఖ కలకలం సృష్టిస్తోంది. అయితే అది కూటమి ప్రభుత్వం కంటే వైయస్సార్



కాంగ్రెస్ పార్టీలోనే సెగలు రేపినట్లు వార్తలు వచ్చాయి. అనవసరంగా ముద్రగడ పద్మనాభంను హైలెట్ చేయడం తగదని సొంత పార్టీ నేతలే జగన్మోహన్ రెడ్డి వైఖరిపై ఆగ్రహంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. గడిచిన ఎన్నికలకు ముందు ముద్రగడ పద్మనాభం తన కుమారుడితో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముందుగా ఆయన జనసేనకు వెళ్తారని ప్రచారం నడిచింది. అయితే ఆయనతో మేలు కంటే కీడు అధికమని పవన్ కళ్యాణ్‌కు చంద్రబాబు సూచించినట్లు వార్తలు వచ్చాయి. అందుకే పవన్ కళ్యాణ్ సైతం వెనక్కి తగ్గారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ముద్రగడ పద్మనాభం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పవన్ కళ్యాణ్‌ను ఓడించడంతోపాటు జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేస్తానని శపథం చేశారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ను ఓడిస్తానని కూడా సవాల్ చేశారు. అలా ఓడించకపోతే తన పేరును ముద్రగడ పద్మనాభ రెడ్డిగా మార్చుకుంటానని ప్రకటన చేశారు. అయితే ఆయన మాటలను గోదావరి జిల్లాల్లో కాపు సామాజిక వర్గం అస్సలు పట్టించుకోలేదు. అయితే పవన్ కళ్యాణ్ విషయంలో ముద్రగడ రెచ్చగొట్టిన వ్యాఖ్యలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కాపులను దూరం చేశాయని ఆ సామాజిక వర్గ నేతలు భావించారు. ఆ ఎన్నికల్లో దారుణ ఓటమి ఎదురైంది. కానీ ఇప్పుడు కూడా జగన్మోహన్ రెడ్డి ముద్రగడ పద్మనాభంను ముందు పెట్టి రాజకీయం చేయడం ఏమిటి అనే ప్రశ్న వినిపిస్తోంది.వాస్తవానికి ముద్రగడ పద్మనాభం 1989 లోనే చివరిసారిగా ఎమ్మెల్యేగా అయ్యారు. 1995లో ప్రత్తిపాడునియోజకవర్గంలో ఆయన ఓడిపోవడంతో తిరిగి ఆ నియోజకవర్గ వైపు చూడనని తేల్చి చెప్పారు. 2009లో పిఠాపురం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2014లో ఇండిపెండెంట్గా పోటీ చేసి ఓటమి చవి చూసారు. తరచూ అభిప్రాయాలు మార్చుకోవడం, అన్ని పార్టీల నాయకత్వాలతో విభేదాలు ఏర్పడడం వంటివి ముద్రగడ పద్మనాభం కు మైనస్ గా మారాయి. ఆయన ద్వారా కాపులను ఆకర్షించాలన్న ప్రయత్నం సరి కాదన్నది వైసీపీ నేతల వాదన. తాజాగా అంబటి రాంబాబు ఎపిసోడ్లో ప్రభుత్వానికి ముద్రగడ పద్మనాభం లేఖ రాశారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆయన హై కమాండ్ ఆదేశాలు లేనిదే లేఖ రాయరు. అటువంటిది వంగవీటి మోహన్ రంగా, ముద్రగడ పద్మనాభం, అంబటి రాంబాబు తదితరులను టిడిపి వేధించిందని లేఖ రాశారు ఘాటుగా. అయితే దీని ద్వారా లాభం కంటే నష్టమే అధికమని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కాపులు మరింత దూరం జరుగుతారు అన్నది వారి భయం.

### తగ్గేదెలా అంటున్న అంబటి

మాజీ మంత్రి అంబటి రాంబాబు పశ్చాత్తాప పడ్డారని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అయితే అంబటి రాంబాబును అభినందించాల్సింది పోయి అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. ఏదో ఆవేశంతో అన్న మాటలను ఆయన వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పారని.. అటువంటి వ్యక్తిని దండించడానికి మీకు చేతులు ఎలా వచ్చాయి అంటూ మాట్లాడారు. అంబటి జైలుకు వెళ్లిన తర్వాత ఆయన కుటుంబ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ కూడా.. రాజకీయ అనుభవం ఉన్న నేను ఎవరో రచ్చగొడితే.. హుందాగా ప్రవర్తించాల్సిన నేను ఆవేశంతో నోరు జారాను. ముఖ్యమంత్రిని ఉద్దేశించి అలా మాట్లాడడం తప్పి అని అన్నారని చెప్పుకొచ్చారు.. దీంతో అంబటి రాంబాబు లో బ్రహ్మాండమైన మార్పు వచ్చిందని.. ఆయన పశ్చాత్తాప పడుతున్నారని అంతా భావించారు. కానీ నిన్న మళ్ళీ రిమాండ్ కు తరలించే క్రమంలో అంబటి రాంబాబు హావభావాలు చూస్తే ఒక నిర్ణయానికి రావచ్చు. ఆయన పశ్చాత్తాప పడే రకం కాదని కూడా తేలిపోయింది.అంబటి రాంబాబు అయినా.. ఇంకొకరు అయినా వైసీపీలో ఒక స్క్రిప్ట్ ప్రకారమే మాట్లాడతారు. తాడేపల్లి నుంచి వచ్చిన ఆదేశాలను అనుసరించి కామెంట్స్ చేస్తారు. అక్కడ ప్రాయశ్చిత్తం, పశ్చాత్తాపం వ్యక్తం చేసే వారికి చోటు ఉండదు. అలా ఆశించలేము కూడా. అటువంటిది అంబటి రాంబాబు పశ్చాత్తాప పడ్డారు అంటే ఏమనుకోవాలి. నిన్ననే గుంటూరు సివిల్ జడ్జ్ కోర్టుకి వ్యానులో తీసుకు వచ్చినప్పుడు అక్కడ తనకోసం ఎదురుచూస్తున్న అనుచరులు, మీడియా ప్రతినిధులను చూసి గడ్డం కింద నుంచి చెయ్యి తిప్పుతూ.. పుష్ప సినిమాలో అల్లు అర్జున్ మాదిరిగా తగ్గేదేలే అని సైగ చేశారు. అది చూసి ఆయన అనుచరులు కూడా ఉత్సాహంగా రప్పా రప్పా అంటూ నినాదాలు చేశారు. పార్టీ డిఎన్ఏ లోనే అది నిండిపోయింది. అటువంటప్పుడు అంబటి రాంబాబు పశ్చాత్తాప పడతారని.. పడ్డారని అనుకుంటే అంతకంటే పొరపాటు ఉండదు అని అర్థమైంది. అరెస్టుకు ముందే అంబటి రాంబాబు చాలా రకాల వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు పై కామెంట్స్ చేసే క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నన్ను అరెస్టు చేసుకుంటారా చేసుకోండి. ఇక్కడే ఉన్నా. అరెస్టు చేస్తే బెయిల్ కూడా అడగను. ఎంత కాలమైనా జైల్లో ఉంటానని కూడా చెప్పేశారు. కానీ ఇప్పుడు ఆయన అనుకున్న మాదిరిగానే జైలు మీద జైలుకు తిరుగుతూనే ఉన్నారు. బెయిల్ కోసం ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆయన ముఖంలో పశ్చాత్తాపం కాదు కదా.. విపరీతమైన కోపం కనిపిస్తోంది.

# ఎన్నికలకు రెడీ అవుతున్న ఈసీ

**విజయవాడ – సూర్య వాస్తవం**

స్థానిక పోరు, మున్సిపల్ ఎన్నికలపై ఏపీలో ఇప్పటి నుంచే రాజకీయ వేడి రాజుకుంటోంది. లోకల్ బాడీస్, మున్సిపాలిటీల గడువు దగ్గర పడుతుంది. దీంతో స్థానిక ఎన్నికలకు ఈసీ రెడీ అవుతోంది. ఏపీలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ఏప్రిల్‌లో ముగుస్తుంది. మార్చిలో.. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగియనుంది. అందుకు తగ్గట్లుగానే స్టేట్ ఎలక్షన్ కమిషన్ అరేంజ్‌మెంట్స్‌ను స్పీడప్ చేసింది. మార్చిలో టెన్త్ ఎగ్జామ్స్ అయిపోయాక మొదట మున్సిపల్ ఎన్నికలకు..ఆ తర్వాత కొంత సమయం తీసుకుని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని ప్లాన్ చేస్తున్నారట. దీంతో ఏపీ రాజకీయ వేడి రాజు కుంటోంది. గ్రామాల్లో ఎలక్షన్ హీట్ స్టార్ట్ అయింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు మొదలెట్టింది. గత ఏడాది నుంచే ఏర్పాట్లలో బిజీ అయిపోయింది. అయితే జనగణన అడ్డంకిగా ఒకటి ఉందని ఆ మధ్య ప్రచారం జరిగింది. దాంతో ఎన్నికలు ఈ ఏడాది ఉండవేమో అని అను కున్నారు. అయితే 2027 ఫిబ్రవరి 9 నుంచి 28 దాకా జనగణన ఉంటుందని అధికారులు ప్రక టించారు. స్థానిక ఎన్నికలు ముందుకు వచ్చాయి. యథావిధిగా షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరిపించాలని చూస్తున్నా రట. మార్చి 9లోగా కార్పోరేషన్లు మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు చెందిన ఓటర్ల తుది జాబితాను ఫోటోలతో సహా రిలీజ్ చేయాలని ఎన్నికల సంఘం



జిల్లాల అధికారులను ఆదేశించింది. ఆ తర్వాత ఓటర్ల జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల తేదీని ప్రకటిస్తారన్న టాక్ వినిపిస్తోంది.టీడీపీ 2014 నుంచి 2019 మధ్య అధికారంలో ఉన్నప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించలేదు. అనేక కారణాలతో జాప్యం జరిగింది. చివరికి ఎన్నికల ముందు ఎందుకు అనుకుని వాయిదా వేశారు. అయితే ఈ సారి అధికారంలో కూటమి మాత్రమే లేదు, జనసేన బీజేపీ కూడా ఉన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని వారంతా కోరుతున్నారు.ఎన్నికలు జరిగితే ద్వితీయ తృతీయ శ్రేణి నేతలకు స్థానికంగా పదవులు దక్కుతాయని అంటు న్నారు. దాంతో చాలా కాలంగా ఈ ఎన్నికల కోసం అంతా వేచి చూస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికలు పెట్టి తీరాలన్న భావన కూటమి పెద్దల్లో వ్యక్తం అవుతోందట. అయితే ముందుగా కార్పోరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికలు పెట్టి..ఆ తర్వాత స్థానిక ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో సర్కార్ ఉం దంటున్నారు. ఆ నిర్ణయం వెనక కూటమి పెద్దల వ్యూహం ఉందని కూడా చర్చ జరుగుతోంది.పట్టణాలలో మొదటి నుంచి వైసీపీకి కొంత బలం తక్కువగా ఉంటుంది. పైగా కూటమి పార్టీలకు అను కూలంగా ఓటర్లు ఉంటారని అంటుంటారు. దాంతో పట్టణాల నుంచే పల్లెల వైపుగా స్థానిక ఎన్నికల యుద్ధాన్ని తీసుకెళ్లాలని కూటమి పెద్దలు ఆలోచన చేస్తున్నారట. కూటమి పటిష్టంగా ఉంది. పైగా విద్యా వంతులు తటస్థులు ఇలా విభిన్న వర్గాలు పట్టణాల్లో తమకు అనుకూలంగా ఉంటారని భావిస్తు న్నారట. అయితే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు పెడితే వైసీపీకి అసలైన రాజకీయ యుద్ధం గానే ఉంటుందని అంటున్నారు.కూటమి పార్టీలు ఉమ్మడిగా వస్తే వారిని తట్టుకుని నిలవాల్సిన అవసరం వైసీపీకి ఎంతైనా ఉంది. వైసీపీ ధీటైన వ్యూహాలను రచించి..బలమైన అభ్యర్థులను బరిలోకి నిలబెట్టకపోతే ఇబ్బంది తప్పదన్న చర్చ జరుగుతోందట. అయితే అధికారంలో ఏ పార్టీ ఉంటే..స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకే అనుకూలంగా ఫలితాలు వస్తుంటాయి. అయినా సరే తమ ఉనికి కోసం పోరాటం చేయాల్సిన బాధ్యత విపక్షంపైన ఉం టుంది. ఎంతో కొంత తమ సత్తా చాటి తమ బలం పెంచుకోవాల్సి ఉంటుంది. కూటమితో అమీతుమీ తేల్చుకునేందుకు వైసీపీ సై అంటుందో లేక ఎన్నికలను లైట్ తీసుకుంటుందో వేచి చూడాలి.

# మూడేళ్ల ముందు నుంచే వర్క్ షురూ...

**విజయవాడ – సూర్య వాస్తవం**

ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు సమీపిస్తోంది. 2024 జూన్‌లో వచ్చిన ఫలితాల్లో కూటమి ఏకపక్ష విజయం సాధించింది. 164 స్థానాల్లో గెలుపొందింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేతలంతా ఓడిపోయారు. అయితే మరోసారి అదే పట్టును కొనసాగించాలని చూస్తోంది కూటమి. ముఖ్యం గా వైసీపీ కీలక నేతలు ఓడిపోయిన నియోజకవర్గాలపై ఇప్పుడు దృష్టి పెట్టింది. మరోసారి అక్కడ కూటమి గెలిచేలా గట్టి ప్రణాళికలు వేస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో చాన్స్ ఇవ్వకూడదని భావిస్తోంది. అందుకే వైసీపీ కీలక నేతల నియోజకవర్గాల విషయంలో గట్టి పట్టుదలతోనే ఉంది. తాజాగా జరిగిన కలెక్టర్ల రివ్యూలో ఆ జిల్లా మంత్రులకు సైతం సీఎం చంద్రబాబు నిర్దేశించినట్లు తెలుస్తోంది. అభివృద్ధిని చేయడం ద్వారా వైసీపీ కీలక నేతలకు చాన్స్ లేకుండా చూడాలన్నది చంద్రబాబు ఆలోచనగా సమాచారం. వైసీపీ కీలక నేతలుగా చాలా మంది ఉన్నారు. అటువంటివారు మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయారు. మరోసారి వారు గెలవకుండా ఉండాలని చూస్తున్నారు చంద్రబాబు. అందులో భాగంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్య నారాయణ, ధర్మాన ప్రసాదరావు, గుడివాడ అమర్నాథ్, పేర్ని నాని, కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్, అంబటి రాంబాబు, జోగి రమేష్, ఆర్కే రోజా వంటి వారు మరోసారి అసెంబ్లీకి రాకుండా చేయాలన్న లక్ష్యంతో ఉన్నట్టు కనిపిస్తున్నారు. వారి విషయంలో జిల్లా మంత్రులతో



పాటు ఎమ్మెల్యేలకు కీలక టాస్కులు ఇచ్చారు. అభివృద్ధి పరంగా చేపట్టాల్సిన అంశాల గురించి ఆయా జిల్లా కలెక్టర్లతో చర్చించారు సీఎం చంద్రబాబు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో నాటి జగన్ క్యాబినెట్లో ఉన్న వారంతా ఓడిపోయారు. ఒక్క పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమే గెలిచారు. అయితే ఈసారి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కూడా ఓడించాలని చూస్తున్నారు చంద్రబాబు. ఎంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 40 శాతం ఓటు బ్యాంకు గురించి ఆలోచన చేస్తోంది తప్ప.. ప్రధాన నియోజకవర్గాల్లో పట్టు తప్పుతోందని గ్రహించడం లేదు. అయితే ఈసారి జగన్ మోహన్ రెడ్డి సైతం సీనియర్లను బరిలో దించే అవకాశం ఉంది. అయితే అటువంటి నియోజకవర్గాలను ఎంపిక చేసుకున్న చంద్రబాబు ఎమ్మెల్యేలకు కీలక సూచనలు చేస్తున్నారు. అధికార యంత్రాంగం పరంగా కూడా అక్కడ ప్రత్యేక అభివృద్ధి పనులు చేపట్టాలని భావిస్తున్నారు. తద్వారా ఆ నియోజకవర్గాలను తిరిగి నిలబెట్టుకోవాలని చూస్తున్నారు. తాజాగా కలెక్టర్ల సదస్సులో దీనిపైనే కీలక ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో వారు మరోసారి గెలవకూడదు అన్నది చంద్రబాబు ప్రణాళికగా తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ఫ్యాన్‌లో జోష్ నింపిన తెలంగాణ ఫలితాలు

**విజయవాడ – సూర్య వాస్తవం**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా నడుస్తోంది. గులాబీ పార్టీ గట్టి పోటీ ఇచ్చినట్టు కనిపించినా తుది ఫలితాల్లో మాత్రం వెనుకబడింది. ఆ పార్టీ కేవలం నాలుగు మున్సిపాలిటీల్లో మాత్రమే సత్తా చాటింది. మిగతా చోట్ల కాంగ్రెస్ హవా నడుస్తోంది. ఒకటి రెండు చోట్ల బిజెపి ప్రభావం చూపు తోంది. ఈ నేపథ్యంలో ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక రకమైన కలవరం మొదలైంది. ఒకటి అధికార పార్టీకి అనుకూలమైన ఫలితాలు. రెండు మిత్రుడైన కెసిఆర్ పార్టీ ఓడిపోవడం ఇప్పుడు జగన్మోహన్ రెడ్డిలో ఆందోళనకు కారణం అవుతుంది. ఏపీతో పోల్చుకుంటే తెలంగాణలో గులాబీ పార్టీకి ప్రతిపక్ష హోదా వచ్చింది. గౌరవప్రదమైన అసెంబ్లీ సీట్లు కూడా దక్కాయి. కానీ ఏపీలో మాత్రం 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను కేవలం 11చోట్ల మాత్రమే వైసిపి గెలుపొందింది. కూటమి అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతోంది. ప్రభుత్వం పట్ల సంతృప్తి శాతం కనిపిస్తోంది. ఇటువంటి సమయంలో ఏపీలో మున్సిపల్ ఎన్నికలు జరిగితే తమ పరిస్థితి ఎలా ఉంటుందోనన్న ఆందోళన జగన్ మోహన్ రెడ్డి లో ఉంది.తెలంగాణలో గులాబీ పార్టీ నాయకులు బలంగా ఉన్నారు. కెసిఆర్ కు అటు కుమారుడు కేటీఆర్, ఇటు మేనల్లుడు హరీష్ రావు తో పాటు సీనియర్ నేతలంతా గట్టిగానే



మద్దతుదారులుగా నిలుస్తున్నారు. గడిచిన ఎన్నికల్లో పట్టణ ప్రాంతాల్లో గులాబీ పార్టీ నెగ్గుకొచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతింది. కానీ పంచాయతీ ఎన్నికల్లో మాత్రం కొంతవరకు ప్రభావం చూపగలిగింది. ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష విజయాన్ని అడ్డుకో గలిగింది. కానీ ఆ పరిస్థితి ఏపీలో ఉంటుందా? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలబడగలగా? కనీసం ఉనికి చాటుకోగలదా అనే అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే ఏపీలో కూటమి బలంగా ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనంగా కనిపిస్తోంది. ఇటువంటి సమయంలో మున్సిపల్ ఎన్నికలను ఫేస్ చేయడం అంత ఈజీ కాదు.ఏ ఎన్నికలు జరిగినా ఇప్పుడు అధికార పార్టీగా టిడిపి కూటమి ఉంటుంది. అందు లోనూ మూడు పార్టీల మధ్య గ్యాప్ చూడాలనుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ రోజురోజుకు వారి మధ్య మంచి బంధం ఏర్పడు తోంది. రాజకీ యంగా ఇచ్చిపుచ్చుకునే ధోరణి కనిపిస్తోంది. ఇటువంటి సమ యంలో వైసీపీ నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు ముందుకు రాని పరిస్థితి. 2021 మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నో రకాలుగా దూకుడు ప్రదర్శించింది. చాలాచోట్ల ఏకగ్రీవాలను సైతం చేసుకుంది. ప్రస్తుతం బిజెపి సైతం కూటమిలో ఉంది. కేంద్ర ప్రభుత్వం అండ కూడా కూటమికి ఉంటుంది. పొరుగునే ఉన్న తెలంగా ణలో అధికార పార్టీ హవా స్పష్టంగా కనిపించింది. అది ఏపీలో సైతం రిపీట్ అవుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సైతం ఇది తెలుసు. అందుకే ఆ పార్టీ నిర్ణయం ఇప్పుడు కీలకంగా మారనుంది. మున్సిపల్ ఎన్నికలను ఆ పార్టీ ఫేస్ చేస్తుందా? లేదా? అనేది ఒక అనుమానం?

# భక్తి శ్రద్ధలతో లింగోద్భవ పూజలు





**వేంపల్లె - సూర్య వాస్తవం :** వేంపల్లె పట్టణంలో వెలసిన 90 సంవత్సరాల చరిత్ర గల శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో (మఠంలో) మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని ఆలయ అర్చకులు దుర్భాక వెంకట నరసయ్య తెలిపారు. ఆలయంలో లింగోద్భవ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో ప్రత్యేక అభిషేకము నిర్వహించామని తెలిపారు. ఇందులో భాగంగా అర్చకులు ప్రసాద్ శర్మ స్వామివారికి అభిషేకం చేసే సుగంధ ద్రవ్యాలను ఒక్కొక్కటిగా భక్తులకు వివరిస్తూ పంచామృ తాభిషేకం నిర్వహించారు. అనంతరం వేంపల్లె పట్టణ పురవీధుల్లో నగర సంకీర్తన నిర్వహించారు. వారు మాట్లాడుతూ మహా శివరాత్రి రోజున నిశితా కాలం శివ పూజ అనుసరించుటకు అనువైన సమయమన్నారు. శివుడు లింగ రూపం లో భూమి మీద కనిపించారని నిశితా కాలం జరుపుకుంటారన్నారు. అన్ని శివాలయాలాల్లో అత్యంత పవిత్రమైన లింగోద్భవ పూజ నిర్వహిస్తారని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్




**కర్నూల్ - సూర్య వాస్తవం :** కర్నూలు జిల్లా కోడుమూరు మండలం తాండ్రపాడు గ్రామములో వెలసిన పురాతన శివాలయ కమిటీవారు, డిసిఎంఎస్ మేనేజర్ పనిచేస్తున్న రాజేష్, తులసి దంపతులు ఆహ్వానం మేరకు శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ దంపతులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. లోకకళ్యాణార్థం శివపార్వతుల కళ్యాణం జరిపించి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేష్ కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆదిదంపతులను ఆశీర్వదించారు. భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ అందాలి

**- గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించిన శ్రీకాంత్ రెడ్డి**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాయచోటి మండలం గొర్లముదివీడు గ్రామం ఏకిలంకపల్లెలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రెడ్డెమ్మ కుమారుడు, వైఎస్ఆర్ సీపీ నాయకుడు రామోహన్ గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించిన సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికి, వారి చేత పూజలు నిర్వహింపజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దుస్సాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గంగిరెడ్డి, నాయకులు రాజారెడ్డి, దివాన్, హనుమంత్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ మండల ఉపాధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, బసిరెడ్డి మల్ రెడ్డి, ఏ రవీంద్ర రెడ్డి, సి.రవీంద్ర రెడ్డి, ఈశ్వరయ్య, చెన్నకృష్ణ, బాబు రెడ్డి, దస్తగిరి రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఫక్కీరా రెడ్డి, వెంకట్రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా మల్లన్న స్వామి అమ్మవార్ల రథోత్సవం







**శ్రీశైలం - సూర్య వాస్తవం:** శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి అమ్మవార్ల రథోత్సవం భక్తి శ్రద్ధల మధ్య వైభవోపేతంగా, కనుల పండుగగా నిర్వహించబడింది. వేలాది మంది భక్తులు పాల్గొని "హర హర మహాదేవ" నినాదాలతో క్షేత్రాన్ని మార్మోగించారు. ఉత్సవ మూర్తులైన స్వామి అమ్మవార్లను ప్రత్యేక అలంకరణలతో రథంపై ప్రతిష్ఠించి ఆలయ ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగించారు. అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. ముందుగా సంప్రదాయాన్ని అనుసరించి రథోత్సవానికి ముందుగా రథాంగ పూజ, రథాంగహోమం, రథాంగబలి కార్యక్రమాలు ఆగమశాస్త్ర విధానానుసారం నిర్వహించబడ్డాయి. రథాంగబలి కార్యక్రమంలో వసంతంతో నింపిన గుమ్మడి కాయలు, కొబ్బరికాయలు, కుంభం (అన్నం రాశి)లను సాత్వికబలిగా సమర్పించారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను రథంపైకి వేంచేబు చేయించి వేదఘోషాలు, మంగళవాయిద్యాలు, శివనామస్మరణల మధ్య రథోత్సవం ప్రారంభమైంది. భక్తులు హారతులతో, జైజైధ్వనులతో స్వామి అమ్మవార్లను దర్శించుకునున్నారు. ఈ రథోత్సవ దర్శనం వలన సర్వపాపాలు తొలగి పోతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని శాస్త్రోక్త విశ్వాసం. రథోత్సవాన్ని పురస్కరించుకొని రథాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. బంతి, చామంతి, గులాబీలు, కాగడాలు, కనకాంబరాలు, చాందిని, గ్లాడియోలస్, కార్నియా, ఆస్టర్స్ తదితరంగా మొత్తం 11 రకాల సుగంధ పుష్పాలతో రథాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు.

రాత్రివేళ వెలుగుల కాంతుల్లో రథం మరింత ఆకర్షణీయంగా కనువిందు చేసాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజ కుమారి రథోత్సవ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రథోత్సవ మార్గమంతా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగించబడింది. ట్రాఫిక్‌ను సమర్థ వంతంగా మళ్లిస్తూ భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ వివిధ శాఖల మధ్య సమన్వయం చేస్తూ సేవా కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. భక్తులకు అన్న ప్రసాదం, లడ్డూ ప్రసాదాల పంపిణీ, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా సూచనలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ రథోత్సవం శ్రీశైల క్షేత్ర మహిమను మరింత చాటిచెప్పింది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని దైవానుగ్రహం పొందారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో చేపట్టిన విస్తృత ఏర్పాట్లతో ఉత్సవం విజయవంతంగా ముగిసింది.

# షర్మిలా రెడ్డి కర్నూలు జిల్లా యాత్రను విజయవంతం చేయండి

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ**



**కర్నూలు - సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను కర్నూలు జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు కోరారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రాంతి నాయుడు మాట్లాడుతూ ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా మా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిలా రెడ్డి మూడో ఫేస్ లో మొదటగా కర్నూలు జిల్లాకు విచ్చేయుచున్నారనీ మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు కర్నూలు నగరం నందలి సి.క్యాంప్ సెంటర్ రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అక్కడినుండి గార్గేయపురానికి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటారు.

రాయలసీమకు కర్నూలు జిల్లా ముఖద్వారంగా పేరుగాంచింది కర్నూలు జిల్లాలో 70 శాతం గ్రామీణ ప్రాంత ప్రజలు నివసిస్తున్నారు. ఉపాధి హామీ పథకము రైతులకు పేద కూలీలకు ఈ పథకం భరోసాగా నిలచినది. ఇప్పుడు వచ్చిన కొత్త పథకం ద్వారా పని హక్కు కోల్పోతున్నారని ఉపాధి కూలీలందరూ మాతోపాటు నిలిచారని ఇప్పటికే జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాలు పత్తికొండ, ఆదోని, ఆలూరు, కోడుమూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, కర్నూలు నియోజకవర్గాలు పర్యటించడమైనదని ఉపాధి హామీ క్యాంపియన్ నిర్వహించడం జరిగిందని ఈ క్యాంపియన్ చాలా విజయవంతంగా నడిచిందని రైతులు కూలీలు పడుతున్న బాధలు మాకు తెలియజేశారు. రాష్ట్ర, కేంద్ర కార్యాలయానికి పంపడం జరిగింది. ప్రజలు చెబుతున్న సమస్యలను అధిష్టానానికి వివరించారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు మోసపోయిన, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లో 125 రోజులు పని దినాలకు సరిపోయే బడ్జెట్ను కేటాయించలేదని వారిచ్చిన సూపర్ సిక్స్ హామీలకే బడ్జెట్ సరిపోతాలేదని. వాళ్ళు చేస్తున్న ప్రచారానికి అమలు అవుతున్న వాటికి పొంతన లేదని, రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు కేటాయించా లని అన్నారని కానీ ఈ బడ్జెట్లో ఎక్కడైనా పొందుపరిచార అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నా యని ప్రజలు గ్రహించాలని మా అగ్ర నాయకులు రాహుల్ గాంధీ పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తా రని గ్రామస్థాయిలో పోరాటాన్ని తీసుకొని వెళ్తామని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నారని అర్థమైందని నీటిపారుదల ప్రాజెక్టులకు ఒక రూపాయి కూడా కేటాయించలేదని నిరుద్యోగ భృతికి, మహిళల భద్రతకు ఎలాంటి బడ్జెట్ కేటాయించలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి వారి హక్కులను కాలరాస్తున్నారని ఈ కొత్త పథకం ద్వారా మరల వలసలు మొదలవు తాయని ఈ ఉపాధి హామీ కొత్త బిల్లును విబి గ్రాంజి బిల్లును వెనక్కి నెట్టేవరకు మా అగ్ర నాయకులు రాహుల్ గాంధీ పోరాడుతున్నారని వారితో జిల్లా కాంగ్రెస్ భాగం అవుతుందని రేపు మా అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి వస్తున్నారని వారు కూడా ఈ విషయం గురించి క్లుప్తంగా వివరిస్తారని రేపు జరిగే షర్మిల రెడ్డి యాత్రలో ప్రజలు, ఉపాధి హామీ కూలీలు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని ముఖ్యంగా మీడియా ప్రతినిధులు పాల్గొని మీ ద్వారా ప్రజలకు తెలియజేస్తారని కోరుచున్నామని క్రాంతి నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి.మహేంద్ర నాయుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ.సూర్య ప్రకాశ్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ మొదలగు వారు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాకు బడ్జెట్లో సవరణ చేసి నిధులు కేటాయించాలి

**- సీపీఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి**




**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** రాష్ట్ర బడ్జెట్లో కర్నూలు జిల్లాకు నిధులు కేటాయించడంపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని కర్నూలు జిల్లా వెనుకబడిన జిల్లా అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన జిల్లాకు మాత్రం తీవ్రంగా అన్యాయం జరిగిందని సీపీఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం స్థానిక ఈశ్వర్ రెడ్డి భవన్ నుంచి నాలుగు స్తంభాల వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఎం నాయకులు దస్తగిరి అధ్యక్షత వహించగా సీనియర్ నాయకుడు రంగారెడ్డి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెనుక పడ్డ జిల్లా కర్నూలుకు సాగు త్రాగునీటి ప్రాజెక్టు నిర్మించడానికి హంద్రీ నీవా పూర్తిగా చేయాలని అదేవిధంగా ఆర్డీఎస్ కుడి కాలువ వేదవతి రిజర్వాయర్ల నిర్మాణానికి ఒక రూపాయి కూడా బడ్జెట్లో కేటాయించలేదని కేవలం తూతూ మంత్రంగా బడ్జెట్లో నిధులు కేటాయించి చేతులు దులుపుతుందని ఆదోని మెడికల్ కాలేజీ కర్నూలు ప్రభుత్వ హాస్పిటల్‌కు నిధులు కేటాయించలేదని విమర్శించారు. సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర, మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో వేలాదిమంది కార్మికులు ఉన్నారని వారిని ఆదు కోవాల్సినటువంటి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని వెంటనే బడ్జెట్లో నిధులు కేటాయించి కార్మిక వర్గాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు హమాలి రామాంజనేయులు, గోపాల్ ఆటో వర్కర్స్ నాయకులు బిటి సుకప్ప, శీను చందోలి, కాశి హమాలి, నాయకులు చంద్ర, మాణిక్యం, ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుజులు, రసీదు ప్రజానాట్యమండలి నాయకులు కాశి అన్న అలిపిర పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయల దార్శనికత ఆలోచనలు ఆదర్శనీయం

**- ప్రధాన సంక్షేమ పథకాలకు నిధులు లేని కూటమి ప్రభుత్వ బడ్జెట్**

**- కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి**





**పులివెందుల– సూర్య వాస్తవం :** శ్రీకృష్ణదేవరాయల పరిపాలన దక్షతతో భవిష్యత్తు ఆలోచనలతో ముందుకెళామని, ప్రధాన సంక్షేమ పథకాల అమలుకు నిధులే లేని బడ్జెట్ను కూటమి ప్రభుత్వం రూపొందించిందని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో నిర్వహించిన శ్రీకృష్ణదేవరాయల 556వ జయంతి వేడుకలను పురస్కరించుకుని పులివెందులలోని శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహానికి కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణదేవ రాయల కాలంలో నిర్మించిన ఆలయ నిర్మాణాలు, చెరువుల నిర్మాణాలు నేటి నేతలకు ఆదర్శప్రాయమని ఆ కాలంలో భవిష్యత్తు ఆలోచనలతో అనేక అభివృద్ధి పనులను శ్రీకృష్ణదేవరాయలు చేపట్టడం కారణంగానే నేటి తరానికి వారు మార్గ దిక్సూచిగా నిలిచారన్నారు, కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తూ రాష్ట్ర బడ్జెట్ కేవలం గణాంకాలతో కూడిన అంకెల గారడి తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదని, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు 1500 ఇస్తామని చెప్పిన ఆడబిడ్డ పథకానికి బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, 50 ఏళ్లకే పెన్షన్ హామీకి అదనపు నిధులు లేవని, అలాగే నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.3000 భృతికి కూడా ఎలాంటి కేటాయింపులు చేయలేదని, గత 22 నెలల్లో ఆరోగ్యశ్రీ పథకానికి దాదాపు రూ.5000 కోట్లు,ఫీజు రీయింబర్స్ మెంట్కు 8000 కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయని, ఈ బకాయిలు తీర్చకుండా పథకాలు సక్రమంగా ఎలా సాగుతాయని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమవుతోందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు ప్రసాద్, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, సింహాద్రిపురం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, హృషీ కేశవరెడ్డి, కౌన్సిలర్లు ఖాదర్, బండల మురళి, కడియాల లక్ష్మీనారాయణ, సోపాల వీర, శ్రీరామ్ సుబ్బయ్య, ఐటిఐ ఆంజనేయులు, ఓ.రసూల్, తేజ, చంద్రమౌళి, సంపత్, తోటం శెట్టి హరి, ఎడల సుబ్రహ్మణ్యం, ఐటిఐ సాయి, బలిజ సంఘ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 22, 23న కడపలో ఏఐటియుసి 12వ జిల్లా మహాసభలు



**వేంపల్లె – సూర్య వాస్తవం:** కార్మికుల ఉద్యోగుల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న ఏఐటియుసి 12వ జిల్లా మహాసభలు కడపలో ఫిబ్రవరి 22, 23న జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి బాదుల్లా, ఏరియా అధ్యక్ష కార్యదర్శులు బళ్లారి రామాంజనేయులు, బ్రహ్మం, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ప్రభావతిలు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద ఏఐటీయూసీ 12 జిల్లా మహాసభలు సంబంధించిన గోడ పత్రాలను విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గంపై ఎప్పుడూ లేనివిధంగా ప్రస్తుతం దాడి జరుగుతోందన్నారు. కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరించివేస్తున్నాయని చెప్పారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందన్నారు. దీంతో వివిధ రంగాల్లో పని చేస్తోన్న కార్మికులు యజమానులకు బానిసలుగా మారవలసి వస్తుందని వివరించారు. పెరుగు తున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనం పెరగడం లేదన్నారు. అంగన్ వాడీ, ఆశా మధ్యాహ్న భోజనం వంటి స్కీమ్ వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించడం లేదని, కనీస వేతనాలు పెంచడం లేదన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సెస్ ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాల్సి ఉండగా, దీనిని ప్రభుత్వం విస్మరించిందని చెప్పారు. ఈ నేపథ్యంలో ఏఐటీయూసీ జిల్లా మహాసభ ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. కార్మికుల సమస్యలపై రెండు రోజుల పాటు మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.

# దూదేకుల సంఘం, ఎంప్లాయిస్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి

**- పలువురిని సన్మానించిన ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా దూదేకుల సంఘం**



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** నూర్ భాషా దూదేకుల సంక్షేమ సంఘం, దూదేకుల ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నూతనంగా ఉద్యోగంలో ప్రవేశిస్తున్న గ్రూప్ వన్ 1,2 గ్రూప్ 2 అభ్యర్థులను, అదే విధంగా 2025లో డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిని, రాజకీయ పదవులు పొందిన వారిని, దూదేకుల ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాయచోటిలోని సంఘం కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథులుగా విశిష్ట అతిధులుగా నాగూర్ వలి మదనపల్లె ఆర్టిసి డిపో 1ఏ2 గౌరవ అధ్యక్షులు, నూర్ భాషా కార్పొరేషన్ డైరెక్టర్ నాగూరు వీరభద్ర చిన్న వీరభద్రుడు, హాజరయ్యారు. సన్మాన గ్రహీతలు ముస్తఫా మనసూర్ సాయి లీల పాలగిరి షర్మిల పిడి మరి కొంతమంది ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి మదనపల్లి, కడప, రాజంపేట నుంచి కార్యకర్తలు రావడం జరిగింది. దీనికి మహిళా అధ్యక్షురాలు రెడ్డి బూ, జిల్లా కార్యదర్శి రహిమాన్,ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించినపగిడిపల్లి పక్కీర్ సాహెబ్‌కి ధన్యవాదాలు తెలిపారు.






# గంగమ్మ జాతరలో ఏర్పాట్లు పూర్తి

**- నేటి నుంచి గంగమ్మ జాతర**



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది.జాతర ప్రాంగణమంతా విద్యుత్ దీపాల అలంకరణలతో సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. దేవాలయ శాఖ వారు అమ్మవారి దర్శనం కోసం ఉచిత దర్శనం 10 రూపాయలు 100,300 ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా విఐపి పాసులు ఈ ఏడాది పూర్తిగా రద్దు చేశారు.మహిళల కోసం ప్రత్యేక స్నానపు గదులు మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. జాతర ప్రాంగణమంతా రోడ్డుకు 10 మీటర్ల దూరంలో వ్యాపారస్తులను ఏర్పాటు చేశారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అందుబాటులో విద్యుత్ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇప్పటికే జాతర ప్రాంగణమంతా వ్యాపారస్తులు చేరుకున్నారు.అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో ఈ ఏడాది భక్తులకు దర్శనమిస్తుంది. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్పీ ధీరజ్ కునిబిల్లి ఆధ్వర్యంలో 500 పైగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సిఐ కృష్ణరాజు నాయక్ ఎస్ఐ గోల్కొండ శోభ ప్రతిరోజు ఏర్పాట్లను పరిశీలించారు. ఇప్పటికే వైద్య అధికారులు శానిటేషన్ సిబ్బంది జాతరకు చేరుకున్నారు.




# భక్తిశ్రద్ధలతో మహా లింగోద్భవ పూజా కార్యక్రమాలు



**పులివెందుల– సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి పండుగలు పురస్కరించుకొని ఆదివారం రాత్రి ఆలయ ప్రధాన అర్చకులు రుద్రాస్వామి ఆధ్వర్యంలో మహా లింగోద్భవ పూజ కార్య క్రమాల్లో భాగంగా పంచామృత బస్మాభిషేక తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వాటిలో భాగంగా మహా లింగోద్భవ పూజా కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శివనామ స్మరణ చేస్తూ జాగార కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ మహాశివరాత్రి రోజు అర్ధరాత్రి (సాధారణంగా రాత్రి 11:56 నుండి 12:46 వరకు) జరిగే అత్యంత పవిత్రమైన లింగోద్భవ కాలంలో శివుడు లింగరూపంలో ఆవిర్భవించినట్లు విశ్వాసం. ఈ సమయంలో శివలింగానికి బిల్వ పత్రాలతో పూజ, రుద్రాభిషేకం, అర్చన చేయడం ద్వారా 76 జన్మల పాపాలు తొలగిపోయి మోక్షం లభిస్తుందని నమ్ముతారు. మహాలింగోద్భవ పూజ ప్రత్యేక అభిషేకం లింగోద్భవ కాలంలో శివలింగానికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, మరియు పంచామృతాలతో రుద్రాభిషేకం చేస్తారు. బిల్వ పత్రార్చన శివునికి ప్రీతిపాత్రమైన బిల్వ పత్రాలతో (మారేడు దళాలు) పూజించడం చాలా ముఖ్యం. లింగోద్భవ పూజ శివాలయాల్లో అర్ధరాత్రి వేళ లింగోద్భవ కాలంలో ప్రత్యేక అర్చనలు మరియు హారతులు నిర్వహిస్తారు. మహాలింగార్చన పూజ విశిష్టత సంతరించుకుందని తెలిపారు.

# మాజీ సింగల్ విండో అధ్యక్షుడు ఈశ్వరయ్యను పరామర్శించిన ఎంపీ



**పులివెందుల– సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని విజయ హోమ్స్ సమీపంలో ఉన్న సింగల్ విండో అధ్యక్షుడు ఈశ్వరయ్యను సోమవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి ఆయనను పరామ ర్శించారు. ఈ సందర్భంగా గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఈశ్వరయ్యను ఎంపీ అవినాష్ రెడ్డి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్, బలిజ సంఘం అధ్యక్షుడు ప్రసాద్, ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు శ్రీకృష్ణదేవరాయలు



**సింహాద్రిపురం – సూర్య వాస్తవం:** సింహాద్రిపురం శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం అధ్యక్షులు తుపాకుల రాఘవేంద్ర ఆధ్వర్యంలో సింహాద్రిపురం శ్రీకృష్ణదేవరాయుల 556వ జయంతి వేడుకలు సింహాద్రిపురం మండలంలో సోమవారం బొడ్డయ్యపాలెం ప్రాంగణంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పాలాభిషేకం, పూలమాలలు వేసి బలిజ సంఘీయులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తుపాకుల రాఘవేంద్ర మాట్లాడుతూ రాయలపాలనలో విజయనగరం సామ్రాజ్యం అత్యున్నత స్థితికి చేరు కుందన్నారు. దక్షిణ భారతదేశంలో పాలించిన గొప్ప చక్రవర్తిలో "శ్రీకృష్ణదేవ రాయలు" ఒక్కడిగా పేరు గాంచార న్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఇండ్ల రామకృష్ణ, "ఎస్ నాగ శంకర్ " తుపాకుల శ్రీనివాసులు, సాంబశివుడు, తుపాకుల రమణ, ఆకుల రామాంజనేయులు, డాక్టర్ సాయి, ఇండ్ల కుమారు, యనమల వెంకట్ నారాయణ, సూర్యనారాయణ, బలిజ సంఘీయులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**- రూ.1.50 కోట్లు సీజ్**

**- మీడియా సమావేశంలో డీఎస్పీ కృష్ణమోహన్ వెల్లడి**



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం :** అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు రామాపురం పోలీసులు ఆపరేషన్లో మహారాష్ట్రకు చెందిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్నారు. జాతీయ రహదారులపై ఒంటరిగా ఉన్న డ్రైవర్లను లక్ష్యంగా చేసుకుని వాహనాలను అపహరిస్తున్న ఈ ముఠా నుంచి రూ. 1.50 కోట్ల విలు వైన ప్రాపర్టీని పోలీసులు సీజ్ చేసినట్లు డిఎస్పి కృష్ణమోహన్ మీడియా సమా వేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజస్థాన్కు చెందిన ట్రక్కు డ్రైవర్ ఇర్ఫాన్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ఈ ముఠాను అరెస్ట్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ లక్కిరెడ్డిపల్లె సిఐ, సిబ్బంది పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# కొలువుదీరిన నూతన పాలకవర్గాలు...

**హైదరాబాద్ – సూర్య వాస్తవం**

మున్సిపల్ ఎన్నికల్లో చివరి అంకమైన కౌన్సిల్ ప్రమాణ స్వీకారోత్సవంతో పాటు మేయర్, డిప్యూటీ మేయర్, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక సోమవారం ముగిసింది. ఈ ప్రక్రియతో మున్సిపల్ ఎన్నికల ఘట్టం పరిసమాప్తమైంది. ఇక పాలకవర్గం మున్సిపాలిటీల పాలనపై దష్టి సారించాల్సి ఉంటుంది. చెదురుమదురు ఘటనలు మినహా సోమవారం మున్సిపల్, కార్పొరేషన్ పాలకవర్గాలు కొలువుదీరాయి. పదకొండు చోట్ల మినహా మిగతా మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్‌ల ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. మెజార్టీ పాలకవర్గాలను కాంగ్రెస్‌పార్టీ హస్తగతం చేసుకుంది. గెలుపొందిన కార్పొరేటర్‌లు, కౌన్సిలర్‌లు ప్రత్యేక క్యాంప్‌ల నుంచి తమ నాయకులతో కలిసి బస్సుల్లో నేరుగా మున్సిపల్ కార్యాలయాలకు తరలివచ్చారు. సభ్యుల ప్రమాణస్వీకారం అనంతరం ఎన్నిక జరిగింది. చాలాచోట్ల ఏకగ్రీవాలు జరిగాయి. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడంతో అధికార, పోలీసు యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఒక కార్పొరేషన్, 7 మున్సిపాల్టీల్లో కాంగ్రెస్ పాగా వేసింది. 5 మున్సిపాల్టీల్లో ఇది వరకే క్లీన్‌స్విప్ చేసిన కాంగ్రెస్.. హంగ్ ఏర్పడ్డ నిజామాబాద్ కార్పొరేషన్‌తో పాటు బోధన్, కామారెడ్డి మున్సిపాల్టీలను హస్తగతం చేసుకుంది. దీంతో ఉమ్మడి జిల్లాలో కార్పొరేషన్‌లో మేయర్ పదవితో పాటు, 7 మున్సిపాల్టీల్లో చైర్మన్ పదవులు కాంగ్రెస్ వశం అయ్యాయి. హంగ్ ఏర్పడ్డ నిజామాబాద్ కార్పొరేషన్‌లో ఎంఐఎంతో పాటు బీఆర్ఎస్ మద్దతు పలకగా, బోధన్‌లో ఎంఐఎం మద్దతు పలకడంతో రెండు చోట్ల డిప్యూటీ మేయర్‌తో పాటు, వైస్ చైర్మన్ పోస్టులను ఎంఐఎం దక్కించుకుంది. నిజామాబాద్‌లో 60 కార్పొరేటర్‌లతో పాటు ఎంపీ అరవింద్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త, రాకేశ్‌రెడ్డి ఎక్స్‌అఫిషియో హొదాలో ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. మొత్తం 65 మంది సభ్యులు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనగా, కాంగ్రెస్, ఎంఐఎంతో పాటు బీఆర్ఎస్ అభ్యర్థి సైతం కూరగాయల ఉమారాణిని మేయర్‌గా, సల్మ తహసీన్‌ను డిప్యూటీ మేయర్‌గా 34 మంది చేతులు పైకెత్తి మద్దతు తెలిపారు. బీజేపీకి 31 మంది సభ్యుల మద్దతు వచ్చింది.

**ఆమన్‌గల్‌లో కాంగ్రెస్‌కు ఒక వార్డే..**

రంగారెడ్డి జిల్లాలో చైర్మన్, వైస్ చైర్మెన్ల ఎంపిక ప్రశాంత వాతావరణంలో కొనసాగినప్పటికీ.. ఇబ్రహీంపట్నంలో కొంత గందరగోళ వాతావరణం నెలకొంది. ఆమన్‌గల్‌లో అనుహ్యంగా కాంగ్రెస్ చైర్మెన్ కుర్చీని కైవసం చేసుకుంది. మొయినాబాద్, పరిగిలో కూడా వ్యూహాత్మకంగా కాంగ్రెస్ చైర్మెన్ పదవులను దక్కించుకుంది. దాంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 10 మున్సిపాలిటీల్లో 9 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఆమన్‌గల్‌లో కాంగ్రెస్ గెలుపొందింది ఒక వార్డు మాత్రమే, ఇక్కడ బీజేపీ 6 వార్డులు, బీఆర్ఎస్ 8 వార్డులు గెలుచుకున్నాయి. అయితే ఒక వార్డు గెలుచుకున్న కాంగ్రెస్ బీజేపీ మద్దతుతో చైర్మెన్ పదవి కైవసం చేసుకుంది. మొయినాబాద్‌లో 5 మంది స్వతంత్ర్య అభ్యర్థులను తమ వైపు తిప్పుకోవడంతో పాటు బీజేపీ అభ్యర్థుల నుంచి కూడా మద్ధతు కూడగట్టింది. పరిగి మున్సిపాలిటీలో స్వతంత్రులు ఇద్దరు మద్ధతు, ఎమ్మెల్యే ఎక్స్‌అఫిషియో ఓటు ఉండంబతో కాంగ్రెస్ చైర్మెన్ సీటును కైవసం చేసుకుంది.

**ఉమ్మడి మెదక్‌లో విచిత్ర పొత్తులు..**

ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు విచిత్ర సంఘటలు చోటు చేసుకున్నాయి. నిత్యం విమర్శించుకునే బీజేపీ, కాంగ్రెస్ బందం బలపడి చైర్మన్ స్థానాలను కాంగ్రెస్ సాధించింది. అదే విధంగా పలు చోట్ల బీఆర్ఎస్, బీజేపీ అవగాహన ఒప్పందం చేసుకుని కాంగ్రెస్‌ను అధికారంలోకి రాకుండా అడ్డుకున్నారు. మొత్తంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో 9 చైర్మన్ స్థానాలు కాంగ్రెస్ దక్కించుకోగా 8 స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుంది. మరో రెండు జహీరాబాద్, ఇంద్రేశం మున్సిపాలిటీలకు కోరం లేకపోవడంతో వాయిదా పడింది.

**ఇబ్రహీంపట్నంలో రెండుగా చీలిన బీజేపీ..**

ఇబ్రహీంపట్నంలో కేవలం రెండు వార్డుల్లో విజయం సాధించిన బీజేపీ రెండుగా చీలిపోయింది. ఒకరు ముత్యాల శ్యామల భాస్కర్ బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చారు. 18వ వార్డు కౌన్సిలర్‌గా గెలిచిన సిద్ధం భానుప్రియ కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారు. దాంతో బీజేపీలో రెండు గ్రూపులుగా విడిపోయి కొట్టుకుంటున్నారనేందుకు ఇదొక సంకేతమని చెప్పాలి. ఇదిలా ఉంటే ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయంపై రాళ్ల వర్షం కురిసింది. కార్యాలయ అద్దాలు ధ్వంసమయ్యాయి. కౌన్సిలర్లే లక్ష్యంగా రాళ్లతో దాడులకు పాల్పడ్డారు. రాళ్ల వర్షం కురుస్తుండటంలో సమావేశంలోని సభ్యులతో పాటూ, ఇటు మీడియా, పోలీసులు అయోమయానికి గురయ్యారు. వెంటనే పోలీలు పలువురు కాంగ్రెస్ అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడ 25 మందికి 24 మంది హాజరైనా ఎన్నిక వాయిదా పడింది. కౌన్సిలర్ ఆకుల యాదగిరి సభకు రాకుండా బీఆర్ఎస్ అడ్డుకున్నదని కాంగ్రెస్ ఆరోపించింది. అతన్ని రప్పించే వరకు ఎన్నికలు నిలిపివేయాలని కాంగ్రెస్ సభ్యులు అడ్డుకోవడంతో వాయిదా పడింది.

**భద్రాద్రి కొత్తగూడెంలో సీపీఐకే మొదటి రెండున్నరేండ్లు**

రాష్ట్ర కాంగ్రెస్, సీపిఐ రెండు పార్టీల అధిష్టానం మధ్య జరిగిన చర్చల ఒప్పందం మేరకు కొత్తగూడెం కార్పొరేషన్ తొలి మేయర్‌గా సుజాతనగర్ 20 డివిజన్ నుండి గెలుపొందిన సీపీఐ కార్పొరేటర్ మూడ్ గణేష్ ప్రమాణ స్వీకారం చేశారు. తరువాత డిప్యూటీ మేయర్‌గా పాల్వంచ 8వ డివిజన్ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి సిరిపురపు లలిత కుమారి ప్రమాణ స్వీకారం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు. కాంగ్రెస్ నుండి ఎన్నికైన అభ్యర్థి దుంపల రాజేష్ నల్లబ్యాడ్జీతో ప్రమాణ స్వీకారానికి హాజరు కావడం గమనార్హం. ఎక్స్–అఫీషియో సభ్యులుగా సమావేశానికి హాజరైన స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించారు.

అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపాల్టీల ఎన్నిక సజావుగా ముగిసింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు నూతనంగా ఎన్నికైన మేయర్, చైర్మన్లతో పాటు, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్లు, నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఈ నూతన సారథులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణాల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

**సకాలంలో రాని కౌన్సిలర్స్**

ఎన్నికల అధికారుల నిబంధన ప్రకారం ఉదయం 11 గంటల నుండి ఒకటి 30 నిమిషాల వరకు కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం, అనంతరం చైర్మెన్ ఎన్నిక ఉంటుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మున్సిపాలిటీ కార్యాలయంలో సమయానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన 19 మంది కౌన్సిలర్స్ హాజరు కాలేదు. దీంతో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం వాయిదా పడింది.

**కరీంనగర్ బీజేపీకే..**

కరీంనగర్ మేయర్ ఎన్నిక విషయంలో కాంగ్రెస్‌పార్టీ కూడా పోటీలో ఉంటుందని చెప్పడంతో బీజేపీలో టెన్షన్ నెలకొంది. చివరికి కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్ పోస్టులను బీజేపీనే కైవసం చేసుకుంది. సిరిసిల్లపైనా కాంగ్రెస్‌పార్టీ దృష్టి పెట్టిందన్న ప్రచారం వార్తలతో ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్‌కు సిరిసిల్ల, జమ్మికుంట, రాయికల్ దక్కాయి. పెద్దపల్లి మేయర్ ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యత ఉన్నప్పటికీ చైర్మెన్ ఎన్నిక విషయంలో సభ్యుల మధ్య ఏకాభిప్రాయం రాలేదు. ఆ పదవికి ఇద్దరు పోటీపడటంతో ఎన్నికను మంగళవారానికి వాయిదా చేశారు.

**జనగామలో హైడ్రామా.. తొర్రూరులో లాఠీఛార్జీ**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 మున్సిపాల్టీలలో 9 మున్సిపాల్టీలలో కాంగ్రెస్‌పార్టీ చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవులను దక్కించుకుంది. పరకాల, నర్సంపేట, ములుగు, భూపాలపల్లి, కేసముద్రం, మహబూబాబాద్, మరిపెడ, స్టేషన్‌ఘన్‌పూర్, వర్ధన్నపేట మున్సిపాల్టీలను కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. జనగామ మున్సిపాల్టీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు పరస్పరం ఆందోళనలకు దిగడంతోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థులను కిడ్నాప్ చేశారంటూ పరస్పరం ఫిర్యాదులు చేసుకొని ఎన్నికలు వాయిదా వేయాలని ఆందోళనకు దిగారు. దీంతో అధికారులు మంగళవారానికి ఎన్నికను వాయిదా వేశారు. తొర్రూరు మున్సిపాల్టీలో తొలుత బిఆర్ఎస్ కౌన్సిలర్లను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన వెంట తీసుకొని మున్సిపాల్టీ హాలులోకి ప్రవేశించారు. అనంతరం ఎమ్మెల్యే యశ్వసినీరెడ్డి, ఎంపి డాక్టర్ కడియం కావ్య నేతృత్వంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు మున్సిపాల్టీ హాలులోకి వెళ్లారు.

'ఎర్రబెలి' బయటకు రావాలంటూ కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశాయి. దీంతో ప్రతిగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ క్రమంలో తోపులాట జరిగింది. పరస్పరం కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తలు దాడులు చేసుకున్నారు. పోలీసులు లాఠీఛార్జి చేసి రెండు పార్టీ నేతలు, కార్యకర్తలను చెదరగొట్టారు. జనగామ, తొర్రూరులో సమానంగా ఉండగా టాస్‌తో ఇక్కడ గెలుపోటములను నిర్ధారించాల్సి వుండగా, పరిస్థితులు ఉద్రిక్తంగా మారడం, ఆందోళనకు దిగడంతో ఎన్నికలను వాయిదా వేశారు. డోర్నకల్ మున్సిపాల్టీలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ వున్న సమావేశానికి కాంగ్రెస్ కౌన్సిలర్లు నిర్దిష్ట సమయానికి రాకపోవడంతో కోరం లేక ఎన్నికల అధికారులు వాయిదా వేశారు.

**నల్లగొండలో ప్రశాంతం..**

నల్లగొండ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక, కార్పొరేటర్ల ప్రమాణస్వీకారోత్సవానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. కార్పొరేషన్‌లో తొలి మేయర్‌గా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కావడంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నల్లగొండను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మెన్ ఎన్నిక కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. తిరుమలగిరిలో తప్ప మిగతా చోట్ల కాంగ్రెస్‌పార్టీవారే ఎన్నికయ్యారు.

**ఆదిలాబాద్, భైంసా స్వతంత్రులకే పట్టం**

ఆదిలాబాద్, భైంసా మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక నాటకీయ పరిణామాలు మధ్య ముగిశాయి. ఆదిలాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలకు తక్కువ స్థానాలు రావడంతో స్వతంత్ర అభ్యర్థికి పట్టం కట్టారు. అదే విధంగా భైంసా మున్సిపాలిటీలో స్వతంత్ర అభ్యర్థిని చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఆదిలాబాద్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బండారి అనూష, వైస్ చైర్మన్‌గా ఎండీ రోహిత్ ఎన్నికయ్యారు. భైంసా మున్సిపాలిటీ చైర్మన్‌గా తూమెల్ల దత్తాత్రి, వైస్ చైర్మన్‌గా కాకూజ సిద్ధిఖి ఇద్రిస్‌లు ఎన్నికయ్యారు. ఆసిఫాబాద్‌లో చైర్మన్ ఎన్నికకు వచ్చిన ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులను కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు గంట పాటు మున్సిపల్ కార్యాలయం ఎదుట బజ్జగించే ప్రయత్నం చేశారు. చివరకు బీఆర్ఎస్ అభ్యర్థిని చైర్మన్‌గా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా బీఆర్ఎస్ మూడో వార్డ్ కౌన్సిలర్ మెంగ్రే ఆకాష్, 17వ వార్డు కౌన్సిలర్ ఎండీ.అహ్మద్ వైస్ చైర్మన్‌గా ఎన్నికయారు.

**వనపర్తిలో కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్ రాజీనామా**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ మహబూబ్‌నగర్ కార్పొరేషన్ సహా 15 మున్సిపాల్టీలను కైవసం చేసుకుంది. బీఆర్ఎస్ రెండు, బీజేపీ, పార్వర్డ్ బ్లాక్ ఒక్కొక్క చోట ఎన్నికైంది. ఇదిలావుండగా వనపర్తి మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వలేదని కౌన్సిలర్గా గెలుపొందిన చీర్ల రజిని చందర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి చైర్మన్ వైస్ చైర్మన్ పదవి స్వీకరణ అనంతరం ఆర్డీవోకు సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్ ఆయన భార్య మూడో వార్డ్ కౌన్సిలర్ రజిని మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమించామని ఎమ్మెల్యే మాట ప్రకారం ఆయన సూచనల ప్రకారం నడుచుకోవడం జరిగిందన్నారు. తనకు ఇస్తానని చెప్పి చైర్మన్ పదవిని అగ్ర వర్గానికి చెందిన ఎటువంటి రాజకీయ అనుభవం లేనటువంటి పార్టీ జెండాను మోయనటువంటి పార్టీ కొరకు ఏనాడు కూడా పనిచేయునటువంటి ఆమెకు చైర్మన్ పదవిని కట్టబెట్టడాన్ని ఖండిస్తున్నట్టు తెలిపారు.

## మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ల వివరాలు

| కార్పొరేషన్ | మేయర్ | డిప్యూటీ మేయర్ |
|---|---|---|
| 1) నిజామాబాద్ | ఉమారాణి (కాంగ్రెస్) | సల్మాతాహిన్ (ఏఐఎంఐఎం) |
| 2) మహబూబ్‌నగర్ | గుమల్ మమత (కాంగ్రెస్) | ఎం.సురేందర్ రెడ్డి (కాంగ్రెస్) |
| 3) రామగుండం | మహంకాళి స్వామి (కాంగ్రెస్) | పాతిపల్లి ఎల్లయ్య (కాంగ్రెస్) |
| 4) నల్లగొండ | బి. చైతన్య శ్రీనివాసరెడ్డి (కాంగ్రెస్) | ఎండీ.అష్రఫ్‌అలీ (ఎంఐఎం) |
| 5) మంచిర్యాల | ధరణి మధుకర్ (కాంగ్రెస్) | సల్ల రమ్య మహేశ్ (కాంగ్రెస్) |
| 6) కొత్తగూడెం | మూడ్ గణేశ్ (సీపీఐ) | సిరిపురపు లలిత కుమారి (కాంగ్రెస్ |
| 7) కరీంనగర్ | కొలగాని శ్రీనివాస్(బీజేపీ) | వై.సునీల్ రావు (బీజేపీ) |

## మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్ల వివరాలు

| మున్సిపాల్టీ | చైర్మెన్ | పార్టీ | వైస్ చైర్మెన్ | పార్టీ |
|---|---|---|---|---|
| 1) అశ్వరావుపేట | జూపల్లి శశికళ | కాంగ్రెస్ | రమేశ్‌బాబు | కాంగ్రెస్ |
| 2) పరకాల | సునిల్ కుమార్ | కాంగ్రెస్ | ఎ.దివ్య | కాంగ్రెస్ |
| 3) ధర్మపురి | వేముల నాగలక్ష్మి | కాంగ్రెస్ | ఐ.రామయ్య | కాంగ్రెస్ |
| 4) జగిత్యాల | ఎస్.వాణి | కాంగ్రెస్ | జీనత్ పర్వీన్ | ఇండి |
| 5) కోరుట్ల | వసంత తిరుమల | కాంగ్రెస్ | మహ్మద్ షహీద్ | కాంగ్రెస్ |
| 6) మెట్‌పల్లి | ఎం.విందాత్రి | కాంగ్రెస్ | ఓ.నవీన్ | కాంగ్రెస్ |
| 7) రాయికల్ | కటకం రవీందర్ | బీఆర్ఎస్ | టి.సౌజన్య | బీఆర్ఎస్ |
| 8) స్టేషన్‌ఘన్‌పూర్ | టి.వినయ్‌కుమార్ | కాంగ్రెస్ | నీల రాజమ్మ | కాంగ్రెస్ |
| 9) భూపాలపల్లి | బి.కొమురయ్య | కాంగ్రెస్ | అంబాల శ్రీనివాస్ | కాంగ్రెస్ |
| 10) ఆదిలాబాద్ | అనూష బండారి | ఇండిపెండెంట్ | మహ్మద్ రోహిత్ | ఎంఐఎం |
| 11) అలంపూర్ | ఎ.జయరాములు | బీఆర్ఎస్ | ఏ.విక్రమ్ | బీఆర్ఎస్ |
| 12) గద్వాల | జయలక్ష్మి | కాంగ్రెస్ | బి.శంకర్ | కాంగ్రెస్ |
| 13) ఐజ | సీ.ఎం.సురేశ్ | బీఆర్ఎస్ | మాల నర్సింహులు | బీఆర్ఎస్ |
| 14) వడ్డేపల్లి | మంజుల | ఏఐఎఫ్‌బీ | సారంద | ఏఐఎఫ్‌బీ |
| 15) బాన్సువాడ | విజయ | కాంగ్రెస్ | రేష్మ బేగం | కాంగ్రెస్ |
| 16) బిచ్కుంద | సీమా షెట్కర్ | కాంగ్రెస్ | భాగ్యలక్ష్మి | కాంగ్రెస్ |
| 17) కామారెడ్డి | ఐవ్వ ఉమారాణి | కాంగ్రెస్ | కాసర్ల గోదావరి | బీఆర్ఎస్ |
| 18) ఎల్లారెడ్డి | పద్మ శ్రీకాంత్ | కాంగ్రెస్ | ఎం.భాగ్యవతి | కాంగ్రెస్ |
| 19) చొప్పదండి | వద్దూరి సరిత | కాంగ్రెస్ | ఏ.మానస | కాంగ్రెస్ |
| 20) హుజూరాబాద్ | ఆర్.సుహాసిని | కాంగ్రెస్ | గూడూరి అంజలి | కాంగ్రెస్ |
| 21) జమ్మికుంట | ఎం. ప్రశాంత్‌కుమార్ | ఇండిపెండెంట్ | ముంతాజ్‌అలీహుద్ మహ్మద్ | బీఆర్ఎస్ |
| 22) ఏదులాపురం | పోకబత్తిని అనితా | కాంగ్రెస్ | తమ్మినేని నవీన్ | కాంగ్రెస్ |
| 23) కల్లూరు | దారావత్ మోహన్ | కాంగ్రెస్ | శీలం కోటేశ్వరి | కాంగ్రెస్ |
| 24) మధిర | సామినేని సుజాత | కాంగ్రెస్ | కె.ధనికుమార్ | కాంగ్రెస్ |
| 25) సత్తుపల్లి | మహ్మద్ రెహానా బేగం | కాంగ్రెస్ | బొంతు సుమలత | కాంగ్రెస్ |
| 26) వైరా | కె.చంద్రకళ | కాంగ్రెస్ | కె.సంతోష్ | కాంగ్రెస్ |
| 27) ఆసిఫాబాద్ | ఎం.ఆకాశ్ | బీఆర్ఎస్ | మహ్మద్ అహ్మద్ | బీఆర్ఎస్ |
| 28) కేసముద్రం | బానోతు సునీత | కాంగ్రెస్ | అల్లం రమ | కాంగ్రెస్ |
| 29) మహబూబాబాద్ | జ్యోతి గుగులోతు | ఇండిపెండెంట్ | ఎస్.సోమయ్య | సీపీఐ(ఎం) |
| 30) మరిపెడ | ప్రగతి.వి | కాంగ్రెస్ | కె.సునీత | కాంగ్రెస్ |





# త్వరలో విశ్వంభర ట్రైలర్ విడుదల

సీనియర్ నటుడు చిరంజీవి నటించిన సినిమా 'విశ్వంభర'. ఈ సినిమా ట్రైలర్ త్వరలో విడుదల కానున్నట్లుగా చిత్ర యూనిట్ ప్రకటించింది. బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ చిత్రంగా ఈ సినిమా తెరకెక్కింది. కథానాయిక త్రిష కీలకపాత్రలో నటిస్తున్నారు. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంక్రాంతికి 'మనశంకర వరప్రసాద్ గారు' సినిమాతో విజయాన్ని చిరంజీవి అందుకున్నారు. తాజాగా నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని 'విశ్వంభర' ట్రైలర్ గురించి ఆసక్తికర ప్రకటన చేశారు. ట్రైలర్ సిద్ధమైందనీ, విజువల్స్ తనకు స్టన్నింగ్‌గా అనిపించాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రేక్షకులు చూసిన దాని కంటే పూర్తి భిన్నంగా ట్రైలర్, సినిమా ఉండబోతుందని వివరించారు. టీజర్‌పై ట్రోల్స్ రావడంతో మేకర్స్ ప్రస్తుతం సీజీ పోర్షన్లపై రీ వర్క్ చేస్తున్నట్టుగా సమాచారం. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియోలు బాగా ట్రెండింగ్‌లో ఉన్నాయి.



# ప్రచారంలో 'ఉస్తాద్ భగత్‌సింగ్'




పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా విడుదలకు సన్నద్ధమవుతోంది. ఈ సినిమాలో రాశి ఖన్నా, శ్రీలీల కథానాయికలు. దర్శకుడు హరీష్‌శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు. మార్చి 26న ఈ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రచార కార్యక్రమాలను చిత్రబృందం మరింత వేగవంతం చేసింది. 'ఆరా ఆఫ్ ఉస్తాద్' అనే రెండో సాంగ్‌ను ఈ నెల 22న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ తాజాగా ప్రకటించింది.

ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన పోస్టర్ ప్రత్యేక డిజైన్‌తో ఉండి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# విజయ్, రష్మిక పెళ్లి కార్డు ఇదే




విజయ్ దేవరకొండ, రష్మిక పెళ్లికి సంబంధించిన కార్డ్ సోషల్ మీడియాలో బయటికి వచ్చింది. వెడ్డింగ్ కార్డ్ ప్రకారం వీరిద్దరు ఫిబ్రవరి 26న సన్నిహితుల సమక్షంలో ఒక్కటి కాబోతున్నారని తెలుస్తోంది. ఈ పెళ్లి వేడుక రాజస్థాన్‌లో జరగబోతుంది. హైదరబాద్‌లో సినీ, రాజకీయ ప్రముఖుల కోసం మార్చి 4న సాయంత్రం 7 గంటలకు తాజ్ కృష్ణ హోటల్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ వేడుకలు జరగనున్నాయి. విజయ్ దేవరకొండ తన పేరు మీద ఈ ఆహ్వాన పత్రికను పంపిస్తూ తన కొత్త జీవిత ప్రయాణానికి అందరి ఆశీస్సులు కావాలని కోరుతున్నారు.



# ఆస్ట్రేలియా ఇంటికే..?

## - శ్రీలంక చేతిలో ఎనిమిది వికెట్ల తేడాతో ఓటమి
## -వరుసగా మూడో గెలుపుతో సూపర్-8కు ఆతిథ్యజట్టు
## - జింబాబ్వేకు ఛాన్స్..




**పల్లెకెలె:** గ్రూప్-బి నుంచి సూపర్-8కు చేరే రెండో జట్టుపై ఉత్కంఠ నెలకొంది. ఈ గ్రూప్ నుంచి వరుసగా మూడు విజయాలతో ఆతిథ్య శ్రీలంక జట్టు సూపర్-8 బెర్త్‌ను ఖాయం చేసుకోగా.. శ్రీలంక, జింబాబ్వే చేతిలో ఓడిన ఆస్ట్రేలియా సూపర్-8 ఆశలను సంక్లిష్టం చేసుకొని దాదాపు టోర్నీ నుంచి నిష్క్రమించనుంది. మరోవైపు జింబాబ్వే జట్టు ఆస్ట్రేలియాపై సంచలన విజయంతో సూపర్-8 రేసులోకి రాగా.. ఐర్లాండ్‌పై గెలిస్తే ఆ జట్టు సూపర్-8కు చేరనుంది. పల్లెకెలె ఇంటర్నేషనల్ స్టేడియంలో సోమవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు 8వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించింది. ఆసీస్ నిర్దేశించిన 182పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఓపెనర్ పథుమ్ నిస్సంక(100నాటౌట్) సెంచరీకి తోడు కుశాల్ మెండీస్(51) అర్ధసెంచరీతో రాణించారు. మరో ఓపెనర్ కుశాల్ పెరీరా(1) నిరాశపరిచినా.. రత్నాయకే(28నాటౌట్) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. ఈ టోర్నీలో నమోదైన తొలి సెంచరీ ఇదే. దీంతో 2026 టి20 ప్రపంచకప్‌లో తొలి సెంచరీ కొట్టిన శ్రీలంక ప్లేయర్‌గా నిస్సంక రికార్డుల్లోకెక్కాడు. భారీ ఛేదనలో భాగంగా శ్రీలంకకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ కుశాల్ పెరీరా(1)ను స్టొయినీస్ త్వరగా పెవీలియన్‌కు చేర్చాడు. దీంతో శ్రీలంక 8పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత కుశాల్ మెండీస్-నిస్సంక కలిసి 2వ వికెట్‌కు 97పరుగులు జతచేశారు. ఈ జోడీని మరోసారి స్టొయినీస్ విడదీశాడు. కుశాల్ మెండీస్(51; 38బంతుల్లో 6ఫోర్లు, సిక్సర్)తో రాణించాడు. ఇక నిస్సంక కేవలం 52బంతుల్లో 10ఫోర్లు, 5సిక్సర్లతో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ నిస్సంకకు లభించగా.. 19న జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు జింబాబ్వేతో తలపడనుంది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 181 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్, ఓపెనర్ మిఛెల్ మార్ష్(54), ట్రెవిస్ హెడ్(56) అర్ధసెంచరీలతో రాణించినా.. ఆ తర్వాత బ్యాటర్లు వరుసగా పెవీలియన్‌కు క్యూ కట్టడంతో ఆజట్టు భారీస్కోర్ చేయలేకపోయింది. తొలి వికెట్‌కు మార్ష్-హెడ్ 8.3ఓవర్లలో 104 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి గట్టి పునాది వేశారు. వీరిద్దరి నిష్క్రమణ తర్వాత శ్రీలంక బౌలర్లు ఒక్కసారిగా చెలరేగారు. గ్రీన్(3), టిమ్ డేవిడ్(6)కి తోడు స్టొయినీస్(4), కాన్వే(3), బార్ట్‌లెట్(0), ఎల్లిస్(0), జంపా(1)లను సింగిల్ డిజిట్‌కే పరిమితం చేశారు. ఓపెనర్ల తర్వాత ఇంగ్లిస్(27), మ్యాక్స్‌వెల్(22) మాత్రమే రెండంకెల స్కోర్ చేశారు. 16ఓవర్లు ముగిసేసరికి 4వికెట్ల నష్టానికి 160పరుగులతో పటిష్టంగా ఉన్న ఆసీస్ జట్టు ఆ తర్వాత 4 ఓవర్లలో కేవలం 21 పరుగులు జతచేసి చివరి 6వికెట్లను కోల్పోవడం విశేషం. శ్రీలంక బౌలర్లలో హేమంత(3/37)కి తోడు ఛమీర(2/36), తీక్షణ, వెల్లలాగే, కుశాల్ మెండీస్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

**స్కోర్‌బోర్డు...** ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: మిఛెల్ మార్ష్ (ఎల్‌బి)హేమంత 54, హెడ్ (సి)మెండీస్ (బి)హేమంత 56, గ్రీన్ (స్టంప్)మెండీస్ (బి)వెల్లలాగే 3, టిమ్ డేవిడ్ (సి)హేమంత (బి)మెండీస్ 6, ఇంగ్లిస్ (సి)వెల్లలాగే (బి)ఛమీర 27, మ్యాక్స్‌వెల్ (సి)నిస్సంక (బి)హేమంత 22, స్టొయినీస్ (సి)తీక్షణ (బి)ఛమీర 4, కాన్వే (సి)పెరీరా (బి)తీక్షణ 3, బార్ట్‌లెట్ (రనౌట్) కుశాల్ మెండీస్ 0, ఎల్లిస్ (నాటౌట్) 0, జంపా (రనౌట్) కమిందు/ కుశాల్ 1, అదనం 5. (20 ఓవర్లలో ఆలౌట్) 181 పరుగులు. వికెట్ల పతనం: 1/104, 2/110, 3/116, 4/130, 5/160, 6/174, 7/177, 8/180, 9/180, 10/181 బౌలింగ్: ఛమీర 4-0-36-2, తీక్షణ 4-0-37-1, పథీరణ 0.4-0-3-0, శతన 1.2-0-16-0, హేమంత 4-0-37-3, వెల్లలాగే 4-0-33-1, కమిందు 2-0-19-1.

శ్రీలంక ఇన్నింగ్స్: నిస్సంక (నాటౌట్) 100, కుశాల్ పెరీరా (సి)ఎల్లిస్ (బి)స్టొయినీస్ 1, కుశాల్ మెండీస్ (సి)కనోలే (బి)స్టొయినీస్ 51, పవన్ రత్నాయకే (నాటౌట్) 28, అదనం 4. (18ఓవర్లలో 2వికెట్ల నష్టానికి) 184పరుగులు. వికెట్ల పతనం: 1/8, 2/105 బౌలింగ్: బార్ట్‌లెట్ 2-0-22-0, స్టొయినీస్ 4-0-46-2, ఎల్లిస్ 3-0-32-0, కొనోలే 3-0-27-0, జంపా 4-0-41-0, మ్యాక్స్‌వెల్ 2-0-16-0.



# నిప్పులు చెరిగిన పేసర్ అరుంధతి రెడ్డి

## - తొలి టీ20లో ఆసీస్‌పై భారత్ గెలుపు

**సిడ్నీ (ఆస్ట్రేలియా) :** హైదరాబాద్ అమ్మాయి, యువ పేసర్ అరుంధతి రెడ్డి (4/22) నాలుగు వికెట్ల ప్రదర్శనతో నిప్పులు చెరగటంతో ఆస్ట్రేలియా మహిళలతో తొలి టీ20లో భారత్ ఘనవిజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించడంతో భారత్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో జరిగిన ఈ మ్యాచ్లో భారత్ 21 పరుగులతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 18 ఓవర్లలో 133 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జార్జియా వారెహామ్ (30, 19 బంతుల్లో 4 ఫోర్లు), లిచ్‌ఫీల్డ్ (26, 19 బంతుల్లో 5 ఫోర్లు), జార్జియా వోల్ (26, 10 బంతుల్లో 4 ఫోర్లు), ఎలిసీ పెర్రీ (20, 11 బంతుల్లో 4 ఫోర్లు) రాణించారు. బెత్ మూనీ (5), గార్డ్‌నర్ (4), అనాబెల్ (3), నికోల (12), కిమ్ (2) నిరాశపరిచారు. భారత బౌలర్లలో రేణుక సింగ్ (2/14), యువ పేసర్ అరుంధతి రెడ్డి (4/22) వికెట్లు తీశారు.

స్వల్ప లక్ష్య ఛేదనలో భారత అమ్మాయిలు 5.1 ఓవర్లలో 50/1తో నిలిచారు. ఓపెనర్ స్మృతీ మంధాన (16 నాటౌట్, 17 బంతుల్లో 2 ఫోర్లు), జెమీమా రొడ్రిగ్స్ (9 నాటౌట్, 3 బంతుల్లో 2 ఫోర్లు) అజేయంగా నిలువగా.. షెఫాలీ వర్మ (21, 11 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సులు) ధనాధన్ ఇన్నింగ్స్ ఆడింది. వర్షం అంతరాయంతో మ్యాచ్ 5.1 ఓవర్ల వద్ద నిలిచిపోగా.. డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో లక్ష్యాన్ని 5.1 ఓవర్లలో 30 పరుగులకు సవరించారు. దీంతో భారత మహిళల జట్టు 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 1-0 ముందంజ వేసింది.

# వికలాంగురాలి చెంతకే జిల్లా ఎస్పీ

## - జిల్లా పోలీస్ గ్రీవెన్స్‌కు 72 వినతులు





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లాలో నడవలేని స్థితిలో ఉన్న వికలాంగులు, వృద్ధుల వద్దకు జిల్లా ఎస్పీ పి జగదీష్ స్వయంగా వెళ్ళి, వారి సమస్యలను విన్నారు. సోమవారం నాడు ఈ కార్యక్రమంలో ఆయన ఆమె పిటీషన్లను పరిశీలించి, తక్షణమే న్యాయం చేసేందుకు చర్యలకు ఆదేశించారు. వివరాల్లోకి వెళితే....అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ సోమవారం నాడు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటిని తక్షణమే పరిశీలించి చట్టపరిధిలో పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా...ఈ కార్యక్రమానికి హాజరైన పిటిషనర్లు మరియు వారి వెంట వచ్చిన వారికి ఇస్కాన్ సంస్థ వారి సహకారంతో ఉచిత భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. పోలీసు అధికారులు పాల్గొని స్వయంగా వారే భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ప్రజలు జిల్లా పోలీస్ యంత్రాంగానికి మరియు ఇస్కాన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అనంతపురం మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం

- గత బడ్జెట్ కంటే విద్యకు తక్కువ ప్రాధాన్యత
- పాఠశాల విద్య నుండి విశ్వవిద్యాలయల వరకు అరకొర నిధులే
- తల్లికి వందనం రూ.12 వేల కోట్లు ఇవ్వాల్సి ఉండగా 9668 కోట్లే.
- సంక్షేమ హాస్టల్ విద్యార్థులను పట్టించుకోని ప్రభుత్వం
- ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డీయం ఓబులేసు యాదవ్



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-2027 బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ అన్నారు. సోమవారం యోగి వేమన విశ్వవిద్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్యారంగానికి నామ మాత్రంగా నిధులు కేటాయించారన్నారు. రాష్ట్ర బడ్జెట్ 3,32, 205 కోట్ల రూ. కాగా అందులో 30 శాతం నిధులు విద్యకు కేటాయించాలని విద్యారంగ అభివృద్ధికి ఏర్పాటైనా ప్రముఖ కోటారీ కమిషన్ చెప్పిందని, కానీ ఏమాత్రం పట్టించుకొని రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం కంటే తక్కువ కేటాయిం చిందన్నారు. విద్యకు కీలకమైన రాష్ట్రం లోని యూనివర్సిటీల కు జీతాలకు నిధులు ఇచ్చారు తప్ప, వర్సిటీలల్లో పరిశోధనలకు,విద్యకు వాటి అభివృద్ధికి ఒక్కరూపాయి కూడా ఎక్కువ కేటాయించలేద న్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కూడా కేటా యింపులు సున్నా అన్నారు.సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జెస్ పెంచలేదు, ఐదు సం. రేట్లే ఇప్పుడు ఉన్నాయని, వసతి గృహాల మరమ్మతులకు కూడా నిధులు కేటాయించలేదన్నారు. ఇలా విద్యా రంగానికి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని, సిఎం చంద్రబాబు నాయుడు తమ బంధు వులకు, తన వర్గం వారికి చెందిన ప్రయివేట్ యూని వర్సిటీలు గీతం, నారాయణ, చైతన్య, భాష్యం కార్పొరేట్ స్కూల్స్, కాలేజెస్ ప్రాధాన్యత ఇవ్వడానికి ఇలా ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంశీ ఉపాధ్యక్షులు శివ కేశవ, మధు, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు 556వ జయంతి వేడుకలు



**వేంపల్లె - సూర్య వాస్తవం:** తెలుగు సాహిత్యం, కళల పురోగతికి ప్రతీకగా నిలిచిన శ్రీ కృష్ణ దేవరాయల 556వ జయంతి వేడుకలు డా.దాసరి రవిశంకర్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ శ్రీ కృష్ణ దేవరాయల సాహిత్యం మన సంస్కృతికి ప్రతీక. ఆయన కృషిని యువత తరాల వరకు కొనసాగించాలి అని అన్నారు. శ్రీకృష్ణదేవరాయలు ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సేవలు చేశారు. దేవాలయాలు, చెరువులు, గోపురాలు నిర్మించడమే కాక, బడుగు వర్గాల హితమే ఆయన ముఖ్య ఉద్దేశ్యం. ఆయన గొప్పతనాన్ని ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు మధుసూదన్, సుదర్శన్, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల గ్రామోత్సవం

**ప్యాపిలి- సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం చంద్ర పల్లి శివాల యంలో మహాశివరాత్రి పండుగలు పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు చెక్కిలం శ్రీనివాసరావు ఉప్పలపాటి రామకృష్ణ బ్రహ్మానందరెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేకు జామున మహా లింగోద్భవ పూజ కార్యక్రమాల్లో భాగంగా పంచామృత బస్మాభిషేక తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.



వాటిలో భాగంగా మహా లింగోద్భవ పూజా కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శివనామ స్మరణ చేస్తూ జాగార కార్యక్రమాలు చేపట్టారు. సోమవారం సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు భక్తాదులు కోలాటాలతో కనువిందు చేశారు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని శివపార్వతులను దర్శించుకున్నారు.





# భక్తుల దాహార్తి తీర్చేందుకు రూ.50 వేల విరాళం

**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** రేపు ఎల్లుండి రెండు రోజులపాటు జరిగే అనంతపురం గంగమ్మ జాతరకు విచ్చేయు భక్తులకు మురళి కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీరు మజ్జిగ పంపిణీకి రూ.50 వేలు విరాళాన్ని సోమవారం మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలిసిన గంగమ్మ ఆలయ ప్రాంగణంలో నేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ జాతరకు అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం తాగు నీరు మజ్జిగ అందజేసేందుకు నగదును అందజేసిన మురళీ కోచింగ్ సెంటర్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ప్రతి ఏడాది జర్నలిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత తాగునీరు, మజ్జిగకు రూ.20వేలు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు రూ.20వేలు, అమ్మవారి అలంకరణకు రూ.10వేలు అందించారు. ఇలాగే మరింత మంది దాతలు సహకారంతో భక్తుల దాహార్తి తీర్చేందుకు ముందుకు రావాలని ఆయన ఆకాం క్షించారు. అనంతరం జర్నలిస్ట్ ఆధ్వర్యంలో, మానవతా ఆధ్వర్యంలో నేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజును, మురళీ కోచింగ్ యాజ మాన్యాన్ని దుషాలువతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మురళీ మోహన్ రాజు, వేణుగోపాల్ రాజు, మానవతా మండల అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి, ఛైర్మన్ బాలసుబ్రమణ్యం, శివయ్య, అర్చకులు ఆదిమూలం రామచంద్ర యాదవ్, రెడ్డి శేఖర్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వాసుపత్రిలో మౌలిక వసతులు మెరుగుపరచాలి

## - జనతా వారధి కార్యక్రమంలో పి.సుష్మ వినతి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** పులివెందుల నియోజకవర్గం వేంపల్లి ప్రభుత్వాసుపత్రిలో మౌలిక వసతులు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుష్మ పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ప్రవేశపెట్టిన "జనతా వారధి" కార్యక్రమం ద్వారా కలెక్టరేట్ ప్రజా పరిష్కార వేదికలో జిల్లా డి.ఆర్.ఓ విశ్వేశ్వర నాయుడుకు ఆమె వినతి పత్రం అందజేశారు. దాదాపు 50 వేల జనాభా కలిగిన వేంపల్లి పంచాయతీతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ ఆసుపత్రిపై ఆధారపడుతున్నారని తెలిపారు. ఆసుపత్రిలో నిర్మాణాలు సగంలోనే నిలిచిపోవడం, డ్రైనేజీ సమస్యలు, ఆపరేషన్ థియేటర్‌కు సరైన విద్యుత్ లేకపోవడం, కాంపౌండ్ గోడ లేకపోవడం, ప్రాంగణంలో దుమ్ము సమస్య, పాత భవనాలు శిథిలావస్థలో ఉండటం వంటి సమస్యలు ఉన్నాయని వివరించారు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి మౌలిక వసతులు మెరుగుపరచాలని అధికారులను కోరగా, వారు సానుకూలంగా స్పందించి త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొన్న ట్రిబుల్ ఐటీ విద్యార్థులు



**వేంపల్లె - సూర్య వాస్తవం:** ఆర్జి యూకెటీ - ఎన్ఎస్ఎస్ యూనిట్ 14 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.తిరుపతి రెడ్డి, విద్యార్థి వాలంటీర్లు గండి ఆంజనేయ స్వామి దేవస్థానంలో సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొన్నారు. యూనిట్ 14 విద్యార్థులు ఆంజనేయస్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు దర్శన సమయంలో వృద్ధులకు చంటి పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దర్శనం అయ్యేలా చూస్తూ క్యూలైన్లను క్రమబద్ధీకరించారు. అదేవిధంగా తీర్థ ప్రసాదాల వితరణలో తమ వంతు సాయం అందించారు. తదనంతరం భోజనం సమయంలో భోజనాలను వడ్డించారు. ఈ సందర్భంగా గండి క్షేత్రం అధికారులు విద్యార్థుల సేవలను కొనియాడారు.



# పవన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటాం

- పవన్ కుమార్ మృతికి నివాళులర్పించిన ఏపీజేఏసీ
- ఆర్థిక సాయం చేసి బాసటగా నిలిచిన అధికారులు, సిబ్బంది



**అనంతపురం - సూర్య వాస్తవం :** ఏపీజేఏసీ అమరావతి "4వ రాష్ట్ర మహా సభ" విజయవాడకు వెళ్ళుతుండగా గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన సహకార శాఖ అనంతపురం జిల్లా ఉద్యోగి పి.పవన్ కుమార్ నివాసానికి వెళ్లి అధికారులు, నాయకులు సిబ్బంది ( ఏపీజేఏసీ అమరావతి ) పవన్ కుమార్‌కి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయవాడ నుండి వచ్చిన ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఏపీ జెఎసి రాష్ట్ర అసోసియేట్ చైర్మన్ టి.వి. ఫణి పేర్రాజు మాట్లాడుతూ......37 సంవత్సరాల చిన్న వయస్సులో పవన్ కాలం చేయడం దురదృష్టమని, సౌమ్యుడు, బాధ్యతగల, చురుకైన పవన్ డిపార్ట్మెంట్‌లో అందరి మన్ననలు చూరుగొన్నాడని, వారిబుటుంబానికి కో-ఆపరేటివ్ సర్వీస్ అసోయేషన్, బొప్పరాజు నాయకత్వంలో ఏపీ జెఎసి అమరావతి ఎల్లపుడు అండగా ఉంటామని తెలియచేశారు. ఏపీ జేఏసీ అమరావతి మహాసభనందు చైర్మన్ బొప్పరాజు పవన్ కుమార్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వేలాది మంది మధ్యలో ఘనమైన నివాళులర్పించారని తెలియజేశారు. ఈ సందర్భంగా సహకార సిబ్బంది అంతా కలసి చేయి చేయి కలిపి ఒకే కుటుంబంలా పవన్ కుమార్ కుటుంబ సభ్యులను ఆదరించి, సహకార ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర అసోసియేట్ చైర్మన్ ఫణి పేర్రాజు జిల్లా సహకార అధికారిణి అరుణకుమారి , జిల్లా ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ ఆర్. యన్.దివాకర్ చేతులు మీదుగా రూ.2,52,116 ఏపీజేఏసీ అమరావతి -అనంతపురం శాఖ నుండి రూ.20వేలు మొత్తం రూ.2, 72,116 లను మృతుడు పవన్ కుమార్ భార్య ప్రత్యుషకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఏపీజేఏసీ అమరావతి సభ్యులు మల్ల రాయుడు, పీఎస్ ఖాన్, సంతోష్ గౌడ్, తోట చెన్నప్ప, వెంకట శివ ప్రసాద్, పెద్దయ్య, రవీంద్ర, కుమార్. తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్‌లో మున్సిపల్ కార్మికులకు మొండిచేయి




**నాయుడుపేట - సూర్య వాస్తవం:** రాష్ట్ర బడ్జెట్‌లో మున్సిపల్ కార్మికుల సమస్యలకు ప్రాధాన్యం లేకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ -- సీఐటీయూ నాయకులు విమర్శించారు. సోమవారం నాయుడుపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డీపల్లి చెంగయ్య మాట్లాడుతూ చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ అంకెల పరంగా గొప్పగా కనిపించినప్పటికీ, మున్సిపల్ ఉద్యోగులు--కార్మికుల ఆశలను పూర్తిగా నీరుగార్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మున్సిపల్ కార్మికులకు సంబంధించిన కీలక అంశాలకు చోటు లేదని విమర్శించారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న 12వ పీఆర్‌సీ అమలుపై బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావన లేకపోవడం కార్మికులను తీవ్రంగా నిరాశపరిచిందన్నారు. జీతాల పెంపు, కనీస వేతనం, ఉద్యోగ భద్రత వంటి మౌలిక డిమాండ్లు పక్కన పెట్టబడ్డాయని తెలిపారు. స్కీం వర్కర్లు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఇంకా అస్థిరతలోనే ఉన్నారని పేర్కొన్నారు. పట్టణాభివృద్ధి శాఖకు గత సంవత్సరం రూ.13,800 కోట్లు కేటాయించగా, ఈసారి రూ.14,500 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, పట్టణాల పరిశుభ్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రత, శాశ్వత నియామకాలపై స్పష్టత లేదన్నారు. రాష్ట్రంలో రూ.22 వేల కోట్ల రెవెన్యూ లోటు ఉందని ప్రభుత్వం చెబుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ లోటు భారాన్ని సామాన్య ప్రజలు, మధ్యతరగతి కుటుంబాలపై మోపే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రైవేటీకరణ, అవుట్‌సోర్సింగ్ విధానాలను వేగవంతం చేసే సంకేతాలు మున్సిపల్ కార్మికుల భవిష్యత్తుకు ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. వెంటనే 12వ పీఆర్‌సీ కమిషన్ ఏర్పాటు చేయాలని, ప్రతి మున్సిపల్ కార్మికుడికి కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని, పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి శివకవి ముకుంద, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా, నాయకులు సురేష్, రవీంద్ర, రమణమ్మ, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** శ్రీకృష్ణదేవరాయ బలిజ తెలగ కాపు నిత్య అన్నదాన సేవా సంఘంలో శ్రీకృష్ణదేవరాయ 555వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అధ్యక్షులు దర్మిశెట్టి శ్రీనివాస రాయల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను అధ్యక్షులు దర్మిశెట్టి శ్రీనివాస రాయల్, కమిటీ సభ్యుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ తెలగ కాపు నిత్య అన్నదాన, మాజీ అధ్యక్షులు గోశెట్టి పిల్ల నారాయణ శ్రీరాములు, హనుమంతు బాల నరసింహులు, శీలం అంకాలు రామయ్య , మేనేజర్ కొక్కు రవి, కమిటీ సభ్యులు రాయల్, దరిమిశెట్టి వెంకట సుబ్బయ్య, గుర్రం చిన్న సిద్దయ్య, గణితం గుర్రయ్య, కోనేటి సుబ్బారాయుడు, కశెట్టి ఓబులేసు, గుర్రం తిమ్మయ్య గారి ఓబులేసు, సందు వీరయ్య, వాయిలేటి సూర్య,ప్రసాద్, శివ, వీరయ్య, ఆకుల కొండయ్య, పసుపులేటి ప్రసాద్, కె వెంకట సుబ్బయ్య, పసుపులేటి గాజుల రామయ్య, దండు సంటెయ్య, శీలం వెంకట రాముడు, పాల్గొన్నారు.

# మఠాధిపతిని సన్మానించిన బలిజ సత్రం అధ్యక్షులు



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** శ్రీకృష్ణదేవరాయ బలిజ తెలగ కాపు నిత్య అన్నదాన సేవా సంఘం అధ్యక్షులు దర్మిశెట్టి శ్రీనివాస రాయల్ కాలజ్ఞాని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకున్నారు. అనంతరం నూతన మఠాధిపతి శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామివారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ ప్రెసిడెంట్లు, మేనేజర్ అలాగే కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ పార్వతీ పరమేశ్వరుల గ్రామోత్సవం



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** మహాశివరాత్రి మహోత్సవాలలో సోమవారం జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి మఠం శ్రీ వీర బ్రహ్మ క్షేత్రం కందిమల్లాయపల్లె గ్రామోత్సవానికి బయలుదేరి అశేష భక్త జనావళికి దర్శనం ఇచ్చిన శ్రీ పార్వతి పరమేశ్వరులు. ఈ గ్రామోత్సవ ఉభయ దాతలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు, కమిటీ సభ్యులు

# ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ మంత్రి తుమ్మల భేటీ..



- ఆ 5 పంచాయతీలను తెలంగాణకు ఇవ్వాలని విజ్ఞప్తి
- సీఎం చంద్రబాబు ముందు తుమ్మల కీలక ప్రతిపాదనలు
- ఏపీలో విలీనమైన 5 గ్రామాలను తిరిగివ్వాలన్న తుమ్మల
- సరిహద్దుల్లోని సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై కీలక చర్చలు
- రెండు రాష్ట్రాల మధ్య సహకారంతో సమస్యలు పరిష్కరించుకోవాలని నిర్ణయం

**అమరావతి- సూర్య వాస్తవం:**

తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న సరిహద్దు సమస్యల పరిష్కారం దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఉండవల్లిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రెండు రాష్ట్రాల మధ్య సమన్వయంతో పరిష్కరించుకోవాల్సిన పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని తుమ్మల చంద్రబాబుకు ప్రధానంగా విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సమీపంలో ఉన్న యటపాక, కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల పంచాయతీలను తెలంగాణకు బదిలీ చేయాలని ఆయన కోరారు. ఈ గ్రామాలు భౌగోళికంగా తెలంగాణ భూభాగంలో ఉన్నప్పటికీ, పరిపాలనపరంగా ఏపీలో ఉండటంతో అక్కడి గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తుమ్మల వివరించారు. జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే గంటల తరబడి ప్రయాణించాల్సి రావడం, అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల సమస్యలు, పరిపాలనాపరమైన ఇబ్బందులను ఆయన చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. భద్రాచలం రామాలయానికి చెందిన కొన్ని భూములు ఏపీ పరిధిలో ఉండటం వల్ల తలెత్తుతున్న సమస్యలను కూడా ప్రస్తావించారు. ఈ సమావేశంలో మరికొన్ని కీలక ప్రతిపాదనలను కూడా తుమ్మల సీఎం చంద్రబాబు ముందుంచారు. తిరుమలలో తెలంగాణ భక్తుల సౌకర్యార్థం యాత్రికుల భవనం నిర్మించడానికి 5 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. అలాగే, ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, ఖమ్మం జిల్లాలోని పెద్దవాగు ప్రాజెక్టు శాశ్వత మరమ్మతుల అంశాన్ని కూడా చర్చించారు. ఈ ప్రాజెక్టు కింద 85 శాతం ఆయకట్టు ఏపీలోనే ఉన్నందున, మరమ్మతుల కోసం అయ్యే రూ.92.20 కోట్ల ఖర్చును 85:15 నిష్పత్తిలో భరించేందుకు అంగీకరించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తుమ్మల ఆయనతో భేటీ కావడం ఇదే తొలిసారి. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వంలో చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నందున, ఆయన చొరవ తీసుకుంటే దశాబ్దాలుగా ఉన్న ఈ సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )